విశాల భారతి

09-07-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 185

కడియం-కొండా లొల్లి

- మంత్రికి తెలియకుండా అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్ష
- నిబంధనల ఉల్లంఘనపై సీఎంకు మంత్రి సురేఖ ఫిర్యాదు
- నియోజకవర్గ సమస్యల కోసమే కలిశానని కడియం స్పష్టీకరణ
- ఎమ్మెల్యేగా సమస్యలు చెప్పే హక్కు తనకుందని వాదన
- వరంగల్ కాంగ్రెస్‌లో ఇద్దరు సీనియర్ల మధ్య రగిలిన వివాదం
- వివాదాన్ని రేవంత్ రెడ్డి ఎలా సద్దుమణిగిస్తారనేది ఉత్కంఠ

03

మళ్లీ యుద్ధ భయం

- ఏకపక్ష నిర్ణయాలతో ప్రపంచవ్యాప్త ఆర్థిక అనిశ్చితి
- సరఫరాకు ఆటంకం వల్ల క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి
- యుద్ధ భయాలతో భారీగా సంపద ఆవిరవుతోంది
- భారత్ సహా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ఒత్తిడి
- ప్రపంచవ్యాప్తంగా రవాణా ఖర్చులు పెరిగి మందగమన ఛాయలు
- చర్చలే మార్గం, లేనిచో అణు యుద్ధ ముప్పు తప్పదు

విశాలభారతి, అంతర్జాతీయం: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న తీరు అంతర్జాతీయ వేదికపై పెను సంచలనం రేపుతోంది. ట్రంప్ ఉద్వేగపూరిత ప్రకటనలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులను తీవ్రంగా కదిలిస్తున్నాయి. రాజకీయాల్లో నిలకడ లేని వ్యక్తులు ఉన్నత స్థానాలకు చేరితే పరిణామాలు ఎంత దారుణంగా ఉంటాయనే అంశానికి ప్రస్తుత ఉద్రిక్తతలు అద్దం పడుతున్నాయి. మిగతా 2లో..

కమీషన్ కొట్టు... కాంట్రాక్టు పట్టు

నేతకు కోటి విలువైన కారు బహుమతిగా అందినట్లు ప్రచారం

94 కోట్ల పనుల్లో అవినీతి ఆరోపణలు

నామినేటెడ్ పదవుల భర్తీలో తీవ్ర జాప్యం

30 నెలలుగా పెండింగ్‌లో ఉన్న రిటైర్డు బకాయిలు

సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడం

స్వప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 94 కోట్ల రూపాయల భారీ విలువ గల కాంట్రాక్టు పనులను ఒక ప్రైవేటు సంస్థకు కట్టబెట్టడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. పని దక్కించుకున్న కాంట్రాక్టర్ కృతజ్ఞతగా ఒక కోటి రూపాయల విలువ చేసే ఖరీదైన బీఎండబ్ల్యూ లగ్జరీ కారును బహుమతిగా సమర్పించినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. వాహనం సదరు కంపెనీ పేరు మీదనే కొనుగోలు చేసినప్పటికీ, అది ప్రస్తుతం నార్సింగి ప్రాంతంలోని ఒక ప్రముఖ రాజకీయ నేత నివాసంలో పార్కింగ్ చేయబడి ఉందని గాంధీ భవన్ వర్గాల్లో గట్టిగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో క్విడ్ ప్రో కో తరహా పాలన సాగుతోందని, కాంట్రాక్టుల కేటాయింపులో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని విపక్షాలు ఘాటుగా విమర్శిస్తున్నాయి. సామాన్య పార్టీ కార్యకర్తలకు ఎటువంటి పనులు దక్కడం లేదని, కొందరు నేతల కనుసన్నల్లోనే వ్యవస్థలు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచినప్పటికీ నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంపై కార్యకర్తలలో తీవ్ర అసహనం నెలకొంది. పార్టీ కోసం కష్టపడిన వారిని పూర్తిగా విస్మరిస్తూ, కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం కాంట్రాక్టు పనులు అప్పగించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు అభివృద్ధి పనుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్ల నుంచి ఖరీదైన బహుమతులు స్వీకరిస్తూ, ప్రజా ధనాన్ని దుర్వినియోగం మిగతా 3లో..

సింగరేణినికి అండ బీజేపీనే

- సింగరేణిని కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదు
- తాడిచర్ల-2 బ్లాక్ కేటాయింపుపై కృతజ్ఞతలు
- సంస్థకు రూ.64 వేల కోట్ల ఆదాయం, 1200 ఉద్యోగాలు

02

పేదల పక్షపాతి వైఎస్ఆర్

- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం
- రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ట్వీట్

విశాలభారతి, హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేస్తూ వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ అంటేనే ప్రజల్లో భరోసా, నమ్మకమని.. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాలకు మిగతా 2లో..



నీటి పారుదలశాఖను మూణ్నెళ్లు నాకప్పగించు

నీళ్ల తేకపోతే రాజకీయ సన్యాసం..సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

గోదావరి జలాలు వృథా చేస్తున్నరు.. దేవాదుల వద్ద మోటార్లు నడపాచ్చు

మోటార్లు ఆన్ చేసేందుకు ప్రభుత్వానికి నొప్పేంటీ?

సమ్మక్క బరాజ్‌పై అసెంబ్లీలో చర్చకు నేను సిద్ధం

03

రూ. 300 కోట్లతో ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్

- 700 మందికి పైగా కొత్త ఉద్యోగ అవకాశాలు
- రూ. 300 కోట్లతో తొలి ప్రైవేట్ ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్
- కొనిజర్లలో 113.5 ఎకరాల్లో ప్రాసెసింగ్, నర్సరీ కేంద్రం
- సీడ్ గార్డెన్ కోసం మరికొంత భూమి కేటాయింపునకు విజ్ఞప్తి
- ప్రాసెసింగ్ మిల్లు కోసం రోడ్డు విస్తరణకు ఆదేశం

02

నత్తనడకన సర్

- ఇంటింటికీ వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే ఫారాల సేకరణ
- ఫారాల కోసం పనులు మానుకుని గంటల తరబడి నిరీక్షణ
- ఫారాలు నింపకుంటే పథకాలు రద్దవుతాయని వలసల వెనకడుగు

03

ఒకే ఒక్క ఛాన్స్

చైర్మన్ల పదవీకాలం ముగియడంతో ఆశావాహుల లాబీయింగ్

మరోసారి అవకాశం కోసం మాజీల ప్రయత్నాలు

మెజారిటీ స్థానాల్లో కొత్తవారికి అవకాశం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదే కీలక నిర్ణయం

నేతల మధ్య సమన్వయ లోపంతో అధిష్టానానికి సవాలు

సామాజిక సమీకరణాల ఆధారంగా తుది జాబితా

03

వచ్చే నియామకాల్లో ఎవరికి అవకాశం దక్కుతుందని మీరు భావిస్తున్నారు?

సిద్ధాపూర్ డంప్‌యార్డ్‌పై వ్యతిరేకత

- సిద్ధాపూర్‌లో 86 ఎకరాల్లో ఎకోటౌన్ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో 641 జారీ
- డంపింగ్ యార్డుతో సాగు, తాగునీరు విషతుల్యమయ్యే ప్రమాదం
- 20 గ్రామాల ప్రజలు, పర్యావరణవేత్తల తీవ్ర నిరసన
- ప్రాజెక్టు వల్ల ప్రజలకు తీవ్ర నష్టమని ఆరోపణ
- జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానికుల కోరిక
- ప్రాజెక్టు ఆపకుంటే భారీ ప్రజా ఉద్యమం చేస్తామని హరీష్ రావు వార్నింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకోటౌన్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. జపాన్ సాంకేతికతతో అత్యాధునిక వ్యర్థాల నిర్వహణ కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దుతామని అధికార పక్షం వాదిస్తోంది. ఒక పరిశ్రమ వ్యర్థాలు మరొక పరిశ్రమకు ముడిసరుకుగా మారే ఈ నమూనా కిటాక్యుషు నగరంలో విజయవంతమైందని ప్రభుత్వం చెబుతోంది. మిగతా 2లో..

సింగరేణికి అండ బీజేపీనే

- సింగరేణిని కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదు
- తాడిచర్ల-2 బ్లాక్ కేటాయింపుపై కృతజ్ఞతలు
- సంస్థకు రూ.64 వేల కోట్ల ఆదాయం, 1200 ఉద్యోగాలు
- గతంలో వాజపేయి ప్రభుత్వం సింగరేణిని కాపాడింది
- గతంలో గని కేటాయింపు ఎందుకు జరగలేదు?
- ధరణి, భూభారతిపై సిట్ విచారణ జరగాలి; ఇవి రాజకీయ డ్రామాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీలు సింగరేణి సంస్థను, కార్మికుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేశాయని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధికి తమ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వాల వైఫల్యాల వల్ల సంస్థ ఉనికి ప్రమాదంలో పడిన ప్రతిసారీ కేంద్రంలోని బీజేపీ సర్కార్ అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాము పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. సింగరేణిని కాపాడటం తమ ప్రాథమిక బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. రాజకీయ ఆరోపణలు కాకుండా వాస్తవాలను గమనించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా తమ కార్యాచరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. తాడిచర్ల రెండో బొగ్గు బ్లాకును కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, ప్రత్యేక చొరవ చూపిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో సింగరేణి మూతపడే స్థితికి చేరుకున్నప్పుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి బిఐఎఫ్ఆర్ ద్వారా ఆర్థిక సాయం అందించారని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో సంస్థను ఆదుకున్న చరిత్ర బీజేపీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. తాజా కేటాయింపుతో సింగరేణికి సుమారు 2500 కోట్ల రూపాయల ప్రీమియం ఆదా అయిందని ఆయన వివరించారు. ఈ బొగ్గు బ్లాకు ద్వారా సంస్థకు 64 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరనుంది. దీనివల్ల 1200 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కార్మికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన ధీమాతో చెప్పారు. తాడిచర్ల బొగ్గు బ్లాకు కేటాయింపు తమ వల్లే జరిగిందని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడంపై రామచందర్ రావు మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ హయాంలో ఈ గని ఎందుకు రాలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహించిందని ఆయన నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం, కిషన్ రెడ్డి ప్రత్యేక కృషితోనే ఈ గని సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వారు పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. సింగరేణి కార్మికులు ఎవరి పనితీరు ఏమిటో స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. బీజేపీ చేసిన సాయంపై కార్మికులు సంతృప్తిగా ఉన్నారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. నిజం ఎప్పటికీ దాచలేమని ఆయన వ్యాఖ్యానించారు. ధరణి పోర్టల్‌లో అక్రమాలు జరుగుతున్నాయని, దీనితో పాటు భూభారతి ప్రాజెక్టులో కూడా పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ధరణి లాగే భూభారతిపై కూడా సిట్ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. భూభారతిలో జరిగిన తప్పులను కప్పిపుచ్చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కన్నెపల్లి అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన ఆరోపించారు. ప్రజల దృష్టిని మరల్చడానికి ఈ రెండు పార్టీలు ఉమ్మడిగా ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఇది కాళేశ్వరం, కూలేశ్వరం కాదని, రెండు పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో భూ అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అవినీతిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం పేరుతో రెండు పార్టీలు సాగిస్తున్న రాజకీయ డ్రామాలు ప్రజలకు అర్థమవుతున్నాయని ఆయన అన్నారు. భూభారతిలో జరిగిన అక్రమాలకు ఎవరు బాధ్యత వహిస్తారో ప్రభుత్వం చెప్పాలని ఆయన నిలదీశారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ధరణి పోర్టల్‌ను పారదర్శకంగా మార్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. భూ వివాదాలతో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతిని అరికట్టడంలో అధికార పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ ప్రతిపక్ష బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధి, రాష్ట్రంలో జరుగుతున్న భూ అక్రమాలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతును వినియోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన విమర్శించారు. తాడిచర్ల గని కేటాయింపు ద్వారా సింగరేణికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్రం చేస్తున్న కృషిని ఎవరూ తక్కువ చేయలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన పట్టుబట్టారు. ప్రభుత్వం పారదర్శకత పాటించాలని ఆయన కోరారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధమని ఆయన ప్రకటించారు.

లష్కర్‌గూడలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

- లష్కర్‌గూడలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి.. కేక్ కట్ చేసి మహానేత సేవలను స్మరించిన కాంగ్రెస్ నాయకులు

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని లష్కర్‌గూడ గ్రామంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన జయంతిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాసేవకు ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్, లష్కర్‌గూడ గ్రామ సర్పంచ్ అల్లే ఆయిలయ్య యాదవ్, ఉపసర్పంచ్ కరిమల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి సుదర్శన్ గౌడ్, మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అల్లే యాదయ్య యాదవ్, వార్డు సభ్యులు సిద్ధగోని యాదయ్య, గుండె శివ, గుండె సుధాకర్, మెందు శ్రీనివాస్ రెడ్డి, దర్శన్ రెడ్డి, పొగాకు గిరీష్, గుండె నరసింహ, సంజీవ్, ఆసిఫ్, ప్రసాద్, యశ్వంత్, సంతోష్, నితిన్, భాను, వెంకటేష్, సుధాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'సిద్ధాపూర్ డంప్‌యార్డ్'పై వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 86 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో నెం.641ని జారీ చేసింది. అయితే ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న అసలు ఉద్దేశం పర్యావరణ పరిరక్షణ కాదని, కేవలం చెత్తను పారబోసే పెద్ద డంపింగ్ యార్డును సిద్ధాపూర్ ప్రజల నెత్తిన రుద్దుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్కారు తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సిద్ధాపూర్ గ్రామ శివారులో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయడాన్ని స్థానిక రైతులు, పర్యావరణవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రతిపాదిత భూమికి అత్యంత సమీపంలో గుట్ట చెరువు ఉంది. ఈ చెరువుపై ఆధారపడి వందలాది ఎకరాల్లో రైతులు వ్యవసాయం చేస్తున్నారు. చెత్తను డంప్ చేయడం ప్రారంభిస్తే విషతుల్యమైన రసాయనాలు, వ్యర్థాలు నేరుగా నీటిలో కలిసే అవకాశం ఉంటుంది. దీనివల్ల సాగునీరు, తాగునీరు పూర్తిగా కలుషితమై రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జపాన్ తరహా సాంకేతికత పేరిట సామాన్యుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు మండిపడుతున్నారు. నీటి వనరులు కలుషితమైతే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని స్థానికులు భయపడుతున్నారు. ఆందోళన చెందుతున్న రైతుల గోడును పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని స్థానికులు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. హరీష్ రావు నేతృత్వంలోని ప్రతిపక్ష బృందం ప్రభుత్వ తీరును ఎండగట్టింది. ఈ ఎకోటౌన్ ప్రాజెక్టు కారణంగా సిద్ధాపూర్ చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాలకు ముప్పు పొంచి ఉందని ఆరోపించింది. ముఖ్యంగా సమీపంలోనే ఉన్న ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాకు వచ్చే భక్తుల ఆరోగ్యం కూడా ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను దెబ్బతీసే రీతిలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా, ప్రజాస్వామ్యబద్ధం కాని రీతిలో ఏకపక్షంగా ప్రాజెక్టులు నిర్మిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తీరును క్షేత్రస్థాయిలో ఎండగడతామని బీఆర్ఎస్ శ్రేణులు ప్రకటించాయి. రాజకీయ వివాదాల నడుమ సిద్ధాపూర్ గ్రామ ప్రజల నిరసనలు ఉధృతమవుతున్నాయి. తమ భూమిని పర్యావరణ విధ్వంసానికి బలి ఇవ్వకూడదని వారు పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై గ్రామస్తులు స్పష్టమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి అన్యాయం జరగకుండా అడ్డుకోవాలని వారు బీఆర్ఎస్ నాయకులను ఆశ్రయించారు. పర్యావరణ ప్రభావంపై సరైన అధ్యయనం చేయకుండా, కనీసం స్థానికుల అనుమతి తీసుకోకుండా జీవోను అమలు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి అంటే ప్రజల జీవితాలను నాశనం చేయడం కాదని వారు గుర్తు చేస్తున్నారు. డంపింగ్ యార్డు పేరుతో విషపూరిత వాతావరణాన్ని సృష్టిస్తే సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు. తమ ఆందోళనను పాలకులకు తెలిసేలా క్షేత్రస్థాయిలో ఉద్యమాలను పదును పెడుతున్నారు. ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని వారు నినదిస్తున్నారు. ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే గ్రామాల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. డంపింగ్ యార్డు ఏర్పడితే భూగర్భ జలాలు కూడా విషపూరితం అవుతాయని ఆందోళన చెందుతున్నారు. పర్యావరణ వేత్తల హెచ్చరికలతో ఆందోళన మరింత తీవ్రరూపం దాల్చింది. ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో వినాశనాన్ని తీసుకొస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిరసనకారులు, రైతులు, గ్రామస్తులు ఒకే తాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే హరీష్ రావు పర్యటనతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు అందుతున్నాయి. గ్రామ ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ స్పష్టం చేయడంతో వివాదం మరింత రాజుకుంటోంది. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే, ఈ ప్రాజెక్టు వ్యతిరేక ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. పర్యావరణహితం అని చెబుతున్న ప్రభుత్వం, స్థానికుల ఆందోళనను మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. జపాన్ సాంకేతికత అనేది కేవలం సాకు మాత్రమేనని, అసలు లక్ష్యం కేవలం చెత్తను పారబోయడమేనని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. జహంగీర్ పీర్ దర్గా వంటి పవిత్ర స్థలానికి సమీపంలో ఇలాంటి ప్రాజెక్టును చేపట్టడంపై కూడా తీవ్ర అభ్యంతరాలు వస్తున్నాయి. ప్రజల మనోభావాలను, ఆరోగ్య రక్షణను పణంగా పెట్టి చేపట్టిన ఈ ఎకోటౌన్ ప్రాజెక్టు భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. పాలకులు ఇప్పటికైనా స్పందించి, జీవోను వెనక్కి తీసుకోవాలని మేధావులు సూచిస్తున్నారు. లేనిపక్షంలో సిద్ధాపూర్ ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ తదుపరి చర్యల కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మళ్లీ యుద్ధ భయం

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌తో సాగుతున్న వైరం నేపథ్యంలో అగ్రరాజ్యం తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. యుద్ధాన్ని ముగించానని, శాంతి స్థాపించానని సామాజిక మాధ్యమాల్లో ట్రంప్ గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. వాస్తవాలకు దూరంగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రపంచ దేశాల ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయి. ప్రపంచ శాంతిని కాపాడాల్సిన అగ్రరాజ్యం స్వార్థపూరిత ధోరణితో వ్యవహరిస్తూ, భూగోళాన్ని అస్థిరత వైపు నెట్టేయడంపై మేధావులు ఆందోళన చెందుతున్నారు. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం ముగిసిందని, ఇక చర్చలకు ఆస్కారం లేదని ట్రంప్ ప్రకటించడం స్టాక్ మార్కెట్లను కుప్పకూల్చింది. హార్మోజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచ ఇంధన సరఫరా గొలుసును దెబ్బతీస్తోంది. సముద్ర మార్గంలో రాకపోకలు స్తంభించిపోవడంతో చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చిన్న దేశాలు ఆర్థికంగా చితికిపోతుండగా, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ మొండి వైఖరి వల్ల పెరిగిన చమురు ధరలు ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉంది. ఇరు దేశాలు తమ పంతం నెగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్న తీరు అంతర్జాతీయ సమాజానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అగ్రదేశాలు, కత్తులు దూస్తూ యుద్ధోన్మాదాన్ని ప్రదర్శించడం దురదృష్టకరం. గ్లోబల్ సప్లై చైన్ దెబ్బతినడం వల్ల సరుకుల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. పశ్చిమాసియాలో చెలరేగుతున్న మారణకాండ ట్రంప్ ప్రవేశంతో కొత్త మలుపు తీసుకుంది. యుద్ధాన్ని ఆపేసానని, శాంతి దూతనని చెప్పుకునే ట్రంప్, నోబెల్ బహుమతి కోసం ఆశపడటం విడ్డూరంగా కనిపిస్తోంది. బాల్యచాపల్యం ప్రదర్శిస్తున్న తీరులో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. ఇరాన్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు చల్లారుతాయని ఆశించిన పెట్టుబడిదారులకు నిరాశే మిగిలింది. ఇన్నాళ్లుగా ఇరాన్ పట్ల ఉన్న సానుభూతి సైతం క్రమంగా తగ్గుతోంది. రెండు దేశాల మొండి పట్టుదల వల్ల మధ్యతరగతి ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాల ఊబిలో చిక్కుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం పెరగడం వల్ల సామాజిక సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడుతోంది. శాంతి స్థాపన కోసం ప్రయత్నించాల్సిన అమెరికా, యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడంపై భవిష్యత్తులో తీవ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. హార్మోజ్ జలసంధి వివాదం ఇప్పుడు ప్రపంచ దేశాలను భయం గుప్పిట్లోకి నెట్టేసింది. ఇరాన్ డ్రోన్లతో అమెరికా స్థావరాలపై దాడులకు పాల్పడుతుండటంతో పరిస్థితులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రతిచర్యల వల్ల స్టాక్ మార్కెట్లు రక్తపాతాన్ని తలపిస్తున్నాయి. క్రూడాయిల్ ధరలు నిరంతరం పెరుగుతుండటం వల్ల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోతోంది. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇంధన దిగుమతికి భారత్ అధిక వ్యయం చేయాల్సి వస్తోంది. దేశీయ మార్కెట్లు గ్యాప్ డౌన్‌తో ప్రారంభమై భారీ నష్టాలను నమోదు చేస్తున్నాయి.

న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత

విశాలభారతి, వరంగల్ : పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని భరోసాని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం సెంట్రల్ జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పూలమొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదుదారునికి రశీదు అందజేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసిపి భీంశర్మ, ఇన్‌స్పెక్టర్ వేణు, ఎస్.ఐ మనిషా వున్నారు.

పేదల పక్షపాతి వైఎస్ఆర్

మొదటి పేజీ తరువాయి

ఆయన కొండంత అండగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయాన్ని అధికార సాధనంగా కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యతగా నిర్వర్తించిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పించన్లు, పావలా వడ్డీ రుణాలు, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాల్లో ఆశ నింపిన మహోన్నత ప్రజానేతగా వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తనపై విశ్వాసం ఉంచి ఐటీ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించడంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి దిశానిర్దేశం చేయడం, నల్లగొండ జిల్లాకు ముఖ్యంగా ఎస్ఎల్‌బీసీ వంటి కీలక ప్రాజెక్టుల విషయంలో చూపిన చిత్తశుద్ధి తన ప్రజాసేవకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాజన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి అన్నారు.

రూ. 300 కోట్లతో ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతమైంది. ఖమ్మం జిల్లా వేదికగా రూ. 300 కోట్ల భారీ పెట్టుబడితో రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీలో గోద్రెజ్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి, ఆయిల్ పామ్ బిజినెస్ సీఈవో సౌగతో నియోగి పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు చేపట్టిన చర్యలపై ముఖ్యమంత్రికి వారు సమగ్ర నివేదిక అందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. పారిశ్రామిక వేత్తల రాకతో జిల్లా ఆర్థిక స్థితిగతులు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా దాదాపు 700 మందికి పైగా స్థానిక నిరుద్యోగులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక ఆయిల్ పామ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమిని కేటాయించింది. ఈ కేంద్రంలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్, పటిష్టమైన నర్సరీ విభాగం, అత్యాధునిక పరిశోధన అభివృద్ధి కేంద్రం, సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆయిల్ పామ్ సాగులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా దిగుబడిని పెంచడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ముందుకొచ్చింది. ఈ పరిశ్రమ స్థాపనతో స్థానిక రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక పరిజ్ఞానం సులభంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం వేగంగా కసరత్తు చేస్తున్నారు. సీడ్ గార్డెన్ నిర్వహణ కోసం అదనంగా 35 నుండి 40 ఎకరాల భూమి అవసరమని గోద్రెజ్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. ప్రాసెసింగ్ మిల్లు వద్దకు వెళ్లేందుకు భారీ వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారిని విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రతిపాదనలను సానుకూలంగా స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులకు అత్యంత అనుకూల వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు మేలు చేసే ఇటువంటి ప్రాజెక్టులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇవి ఎంతగానో ఊతమిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణను ఆయిల్ పామ్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. దిగుమతుల భారాన్ని తగ్గించి స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ సాగును ప్రోత్సహిస్తున్నారు. గోద్రెజ్ వంటి అగ్రగామి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం పారిశ్రామిక రంగం పట్ల పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపడితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు ప్రభుత్వం వివరిస్తోంది. విత్తన ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుతో రైతులకు నాణ్యమైన మొక్కలు సకాలంలో అందుతాయి. స్థానిక రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ఆసక్తి చూపేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఖమ్మం జిల్లా ఈ సాగుకు కేంద్ర బిందువుగా మారబోతోంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ఉన్న అవకాశాలను గోద్రెజ్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

నీటి పారుదలశాఖను మూణ్నెళ్లు నాకప్పగించు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మూడు నెలల పాటు నీటి పారుదల శాఖ బాధ్యతలు తనకు అప్పగిస్తే రాష్ట్రానికి నీళ్లు తీసుకొచ్చి చూపిస్తానని.. ఒకవేళ అందులో విఫలమైతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై మంగళవారం చేసిన విమర్శలను, అబద్ధపు ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను, ఆధారాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి అసమర్థతను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోదావరి జలాలను ప్రభుత్వం సద్వినియోగం చేసుకోకుండా వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆయన ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత నెలకొన్న సమయంలో కూడా తెలంగాణలో గోదావరి జలాలను వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమ్మక్క బరాజ్ వద్ద ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం ఉన్నప్పటికీ, దేవాదుల ప్రాజెక్టు ద్వారా కేవలం 2,542 క్యూసెక్కుల నీటినే ఎత్తిపోస్తున్నారని విమర్శించారు. సమ్మక్క బ్యారేజి వద్ద 76 మీటర్ల ఎత్తులో నీరు ఉండగా, 71 మీటర్ల వద్దే దేవాదుల మోటార్లు నడిచే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని ఆన్ చేయకపోవడం క్రిమినల్ నిర్లక్ష్యమని ఆరోపించారు. "బ్యారేజి కూలిపోలేదు కదా.. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి సిద్ధంగా ఉన్నా మోటార్లు ఆన్ చేయడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి? ఎవరికి గురుదక్షిణ చెల్లించేందుకు రైతుల పొలాలను ఎండబెడుతున్నారు?" అని ప్రశ్నించారు. గోదావరిలో వరద నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 75 నుంచి 80 శాతం చెరువులు ఎండిపోయాయని, అక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సమ్మక్క బ్యారేజి అంశంపై అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం చర్చ నిర్వహించాలంటూ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. "అబద్ధాలకు నోబెల్ బహుమతి ఉంటే అది రేవంత్‌రెడ్డికే వస్తుంది. ఆయన పేరును అనుముల రేవంత్‌రెడ్డికి బదులు 'అబద్ధాల రేవంత్‌రెడ్డి'గా మార్చుకుంటే సరిపోతుంది" అని వ్యాఖ్యానించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు కాంగ్రెస్ హయాంలోనే అనుమతులు వచ్చాయని



ముఖ్యమంత్రి చెబుతున్నది పూర్తిగా అసత్యమని హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీలో, మహారాష్ట్రలో, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో సీడబ్ల్యూసీ అనుమతి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పనులు ప్రారంభం కాకుండానే సర్వేలు, మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో రూ.2,328 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాను నీటిపారుదల మంత్రిగా మహారాష్ట్రకు వెళ్లినప్పుడు, కాంగ్రెస్ హయాంలో అనుమతి ఇవ్వలేదని అక్కడి మంత్రి చెప్పారని గుర్తు చేశారు. అనంతరం బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కేసీఆర్, విద్యాసాగర్‌రావుతో కలిసి పలుమార్లు ప్రయత్నించినా 152 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర అంగీకరించలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతున్నా తుమ్మిడిహెట్టి అంశంపై ఎన్ని సార్లు మహారాష్ట్రతో చర్చలు జరిపిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 160 టీఎంసీల నీటి లభ్యత లేదని, కేవలం 102 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ లేఖ ద్వారా స్పష్టం చేసిందన్నారు. మహారాష్ట్ర 152 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు అనుమతి ఇచ్చినట్లు ఒక్క ఆధారం చూపినా తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, లేకపోతే ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి అని, ఆ పార్టీ డీఎన్ఏలోనే అవినీతి ఉందని ఆరోపించిన హరీశ్‌రావు, అవినీతి గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లేనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్‌కోస్, రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీలు నీటి లభ్యతను అధ్యయనం చేసి మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మాణానికి అనుకూలంగా నివేదికలు ఇచ్చాయని తెలిపారు. కాళేశ్వరం కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన ప్రాజెక్టు అని, దీనికి 18 కేంద్ర సంస్థల నుంచి అనుమతులు లభించాయని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా నీటి వినియోగ సామర్థ్యం 160 టీఎంసీల నుంచి 240 టీఎంసీలకు, ఆయకట్టు 16 లక్షల ఎకరాల నుంచి 37 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. జలాశయాల నిల్వ సామర్థ్యం పెరగడం, భూసేకరణ వ్యయం అధికమవడంతో ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరిగిందని వివరించారు. కొడంగల్‌నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వ్యయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,400 కోట్ల నుంచి రూ.4,350 కోట్లకు ఎందుకు పెంచిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదు. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెల్లు, 1,531 కిలోమీటర్ల కాలువల సమాహారం" అని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పిల్లర్లు కుంగిపోతే, కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సుంకిశాల ప్రాజెక్టు కూలిపోయిందని, ఖమ్మం పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందని ఆరోపించారు. పెద్దపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో చెక్‌డ్యామ్‌లను బాంబులతో పేల్చారని కూడా విమర్శించారు. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు, అక్కడి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలిస్తామని ప్రభుత్వం చెబుతోందని, మరోవైపు సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలు దెబ్బతిన్నాయని కూడా అదే ప్రభుత్వం చెబుతోందని గుర్తుచేశారు. ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని చెబుతూ వాటి ద్వారానే నీటిని ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన చంద్రశేఖర్ అయ్యర్ గతంలో పోలవరం ప్రాజెక్టు సీఈఓగా ఉన్నారని, అక్కడ డ్యామ్ పలుమార్లు దెబ్బతిన్నప్పటికీ ఎన్డీఎస్ఏ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 31 నెలలు అవుతున్నా ఇప్పటివరకు మేడిగడ్డకు మరమ్మతులు ప్రారంభించలేదని విమర్శించారు.

జులై 10న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

కంబాలపల్లి కుమార్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి

విశాల భారతి ఇబ్రహీంపట్నం :

జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి నాలుగు వేలకు కుదిరించడం అంటే పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమే అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేసే కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రవేట్ విద్యాసంస్థల్లో వ్యాపార కేంద్రాలుగా మారావన్నారు. పుస్తకాలు టై బెల్ట్, స్టేషనరీ, పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారని అన్నారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి, పాఠశాలల్లో ఎలాంటి పుస్తకాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25% శాతం రాయితీ ఇవ్వాలని కోరారు . పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న విద్యాసంస్థల జయప్రదం కోసం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సహకరించాలని అన్నారు.

కడియంకొండా లొల్లి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో దేవాదాయ శాఖాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వహించిన సమీక్షా సమావేశం అధికార కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. తన నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధి, సమస్యలపై చర్చించేందుకు అధికారులను పిలిపించి సమీక్షించడం వెనుక ఎటువంటి దురుద్దేశం లేదని శ్రీహరి వాదిస్తున్నారు. కానీ ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా శాఖాధికారులను సమీక్షకు పిలవడం నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. ఒక ఎమ్మెల్యేగా సొంత పార్టీ ప్రభుత్వ అధికారులను పిలిచి సమీక్ష నిర్వహించడం క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని ఆమె వాదిస్తున్నారు. ఈ ఘటనతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలను కడియం శ్రీహరి మీడియా సమావేశంలో బలంగా తిప్పికొట్టారు. తాను ఎటువంటి తప్పు చేయనప్పుడు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఎమ్మెల్యేగా తన ప్రాథమిక బాధ్యతని గుర్తు చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధుల పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడం తన హక్కు అని స్పష్టం చేశారు. మొత్తం దేవాదాయ శాఖపై సమీక్ష చేసే అధికారం తనకు లేదని, తన నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిపైనే అధికారులతో చర్చించానని ఆయన వివరించారు. ఎవరినీ కించపరిచే ఉద్దేశం తమకు లేదని, కేవలం అభివృద్ధి పనుల వేగవంతమే లక్ష్యంగా సమావేశం జరిగిందని శ్రీహరి నొక్కి చెప్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా తన హక్కులను ఎవరూ ప్రశ్నించకూడదని ఆయన గట్టిగా చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య రాజుకున్న ఈ సమీక్ష వివాదం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది. ఒకవైపు మంత్రి స్థాయి వ్యక్తి, మరోవైపు అనుభవజ్ఞుడైన ఎమ్మెల్యే మధ్య నెలకొన్న ఈ ఘర్షణ పార్టీలోని ఇతర నాయకులను అయోమయానికి గురిచేస్తోంది. గతంలోనే పలు అంశాలపై వీరిద్దరి మధ్య విభేదాలు ఉండేవని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఈ సమీక్షా వివాదం ఆ విభేదాలకు ఆజ్యం పోసినట్లయ్యింది. పార్టీలోని సమన్వయం దెబ్బతినకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని నేతలు కోరుతున్నారు. ఇద్దరు సీనియర్ నేతల మధ్య ఉన్న ఈ వివాదాన్ని అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందోనని కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న తరుణంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయంపై అందరి దృష్టి నెలకొంది. ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పుడు పరిధులు తెలుసుకోవాలని మంత్రి వర్గాలు భావిస్తుంటే, ప్రజల కోసం తాము పని చేయాలని ఎమ్మెల్యే వర్గం వాదిస్తోంది. ఈ వివాదం వెనుక రాజకీయ పట్టు సాధించే ప్రయత్నం కనిపిస్తోం

దని విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో పట్టు కోల్పోకూడదని ఎమ్మెల్యే శ్రీహరి ప్రయత్నిస్తుంటే, తన అధికారాలను కాపాడుకోవాలని మంత్రి సురేఖ చూస్తున్నారు. ఈ క్రమంలో జరిగే రాజకీయ పోరు సాధారణ ప్రజలపై ప్రభావం చూపకూడదని పార్టీ నాయకులు కోరుతున్నారు. గతంలో అనేకమంది నాయకులు ఇటువంటి విభేదాలతో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ఈ గొడవ సద్దుమణగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేకుంటే ఈ వివాదం ముదిరి జిల్లా రాజకీయాల్లో గ్రూపు రాజకీయాలు మరింత బలపడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

కమీషన్ కొట్టు... కాంట్రాక్టు పట్టు

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారనే ఆరోపణలు పాలకపక్ష ప్రతిష్టను దిగజార్చుతున్నాయి. పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న కార్యకర్తలు, తమ ఆవేదనను వెలిబుచ్చుతూ అధిష్టానం తీరుపై పెదవి విరుస్తున్నారు. రెండున్నరేళ్లుగా సాగుతున్న నిర్లక్ష్య వైఖరి వల్ల పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనపడుతుందని, తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సీనియర్ నాయకులు సైతం గట్టిగా కోరుతున్నారు. మరోవైపు ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, చిన్న తరహా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. సుమారు 30 నెలలుగా రావాల్సిన డబ్బులు అందక రిటైర్డు ఉద్యోగులు సచివాలయం చుట్టూ తిరుగుతూ సతమతమవుతున్నారు. కోట్లాది రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. నిరంతరం అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ, నిధుల కొరత సాకుతో ప్రతిపాదనలను పక్కన పెడుతున్నారు. బ్యాంక్ ఖాతాల్లో పైసా జమ కాకపోవడంతో వేలాది మంది పెన్షనర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు గత రెండు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా, ఫలితం మాత్రం శూన్యంగా మిగిలింది. ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం వల్ల, బాధితులు నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పాలకులు ఖరీదైన కార్లలో తిరుగుతూ, కష్టపడిన వారిని పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. ఉద్యోగ సంఘాల నేతల పరిస్థితి మరీ దయనీయంగా మారిపోయింది. తాము చేస్తున్న పోరాటం గురించి వివరించడానికి ప్రయత్నించినా, అధికారులు ఫోన్ ఎత్తడానికి కూడా భయపడుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలియని నెంబర్ల నుంచి కాల్ వస్తే భయంతో ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకోవడం, స్పందించకపోవడం వంటివి అధికారుల భయానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వ పెద్దలను కలిసి వేడుకున్నా, ఫలితం లేకపోవడంతో ఉద్యోగులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. కార్యాలయాల్లో పని ఒత్తిడి మధ్య, వేతనాలు సకాలంలో అందక ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. ఓపిక నశించిన కొందరు ఉద్యోగులు, సంఘం నాయకులపైనే తీవ్ర పదజాలంతో విరుచుకుపడుతున్నారు. నాయకులు సమస్య పరిష్కారం చూపలేక, అవమానాలను దిగమింగుకుంటూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యమాలు మరింత తీవ్రమవుతాయని వారు హెచ్చరిస్తున్నారు. తమకు కావాల్సిన వ్యక్తులకు కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు అప్పగించి, నాయకులు భారీగా లాభాలు గడిస్తున్నారనే ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్నాయి. ఒక

వైపు బకాయిలు చెల్లించడానికి ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు ఇటువంటి అక్రమాలకు పాల్పడటం గమనార్హం. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపే జాప్యం, కాంట్రాక్టుల కేటాయింపులో మాత్రం కనిపించడం లేదని స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న ఇటువంటి ఘటనలు ప్రభుత్వ పారదర్శకతపై ప్రశ్నార్థకాలు లేవనెత్తుతున్నాయి. అభివృద్ధి పనుల పేరిట భారీగా ప్రజా ధనాన్ని కాంట్రాక్టర్లకు దారాదత్తం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులను బాధ్యతాయుతంగా ఖర్చు చేయాల్సిన పాలకులే, స్వప్రయోజనాల కోసం వ్యవస్థలను వాడుకోవడం బాధాకరం. ఈ పరిణామాలు రాబోయే కాలంలో రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయోనని రాజకీయ విశ్లేషకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పాలన పారదర్శకంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీకి జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడానికి అధిష్టానం తక్షణమే చర్యలు తీసుకోవాలి. అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తగిన విచారణ చేపట్టడం అత్యంత అవసరం. ప్రభుత్వ ఖజానా నిధులను సమర్థవంతంగా వినియోగించి, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కార్యకర్తల అసంతృప్తిని చల్లార్చడం ద్వారా మాత్రమే వ్యవస్థల గౌరవాన్ని నిలబెట్టడం సాధ్యమవుతుంది. కేవలం కొందరి ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలి. అభివృద్ధి పనుల్లో జవాబుదారీతనం పెంచి, పారదర్శకమైన విధానాలను అవలంబించాలి. లేనిపక్షంలో ప్రతికూల ప్రభావాలు తప్పవని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి పాలకపక్షం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, బాధ్యతారాహిత్యానికి స్వస్తి పలకాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఒకే ఒక్క ఛాన్స్

మొదటిపేజీ తరువాయి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో నామినేటెడ్ పదవుల సందడి తారాస్థాయికి చేరింది. పలు కార్పొరేషన్ల చైర్మన్ల పదవీకాలం మంగళవారంతో ముగియటంతో, తదుపరి నియామకాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత భర్తీకి కసరత్తు చేస్తుండటంతో, పదవుల కోసం ఆశావహులు హైదరాబాద్ బాట పట్టారు. కీలకమైన కార్పొరేషన్లు చేజిక్కించుకోవడానికి నియోజకవర్గాల వారీగా సీనియర్ నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఖాళీ అయిన పదవుల కోసం వందలాది మంది అభ్యర్థులు అధిష్టానం వద్ద తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన వారికి, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చి పదవులు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జిల్లా రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోతోంది. ఆశావాహులందరూ తమకు ఒక్క అవకాశం ఇవ్వాలని అగ్రనేతలను వేడుకుంటూ, తదుపరి నిర్ణయం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, తొలి విడతలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆరుగురికి అగ్రపీఠాలు దక్కాయి. కుడా చైర్మన్‌గా ఇనుగాల వెంకట్రామిరెడ్డి, గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా రాఘవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్‌గా రియాజ్ పదవులు అధిష్టించారు. ట్రైకా చైర్మన్‌గా బెల్లయ్య నాయక్, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పొదెం వీరయ్య, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్‌గా ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న వీరంతా, మరోసారి అవకాశం దక్కించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా ఇతర అగ్రనేతలను కలిసి, తమ

పాలనలో సాధించిన ప్రగతిని వివరిస్తున్నారు. ఒకే వ్యక్తికి రెండు పదవులు వద్దు అనే నిబంధన ఉన్నప్పటికీ, ప్రొటోకాల్ కారణాలు చూపుతూ మినహాయింపు కోరుతున్నారు. పదవుల పునరుద్ధరణ కోసం జరుగుతున్న ఈ ప్రయత్నాలు కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లో కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. కొత్త వారికి అవకాశం కల్పించాలనే డిమాండ్ పార్టీలో బలంగా వినిపిస్తోంది. ప్రస్తుత చైర్మన్లలో కేవలం ఇద్దరికి మాత్రమే రెన్యూవల్ అయ్యే ఛాన్స్ ఉందని, మిగిలిన నాలుగు స్థానాల్లో కొత్త ముఖాలను తెరపైకి తీసుకురావాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఈ మార్పుల వల్ల పార్టీలో అసంతృప్తి రాకుండా చూడటం పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా కుడా చైర్మన్ పదవి కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు తమ అనుచరుల పేర్లను బలంగా సిఫార్సు చేస్తున్నారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి వద్ద కూడా పలువురు నేతలు తమ అభ్యర్థులకు మద్దతు కోరారు. సామాజిక వర్గాల వారీగా పదవుల పంపిణీ జరగాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. సమర్థత, పార్టీ విధేయత, రాబోయే ఎన్నికల్లో ప్రభావం వంటి అంశాలను బేరీజు వేసుకుంటూ, అధిష్ఠానం తుది జాబితాను సిద్ధం చేస్తోంది. నియామకాలలో జాప్యం జరుగుతుండటంతో ఆశావహులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. మేయర్ అభ్యర్థి ఎంపిక వ్యవహారం జిల్లా రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారింది. వరంగల్ మేయర్ పీఠం కోసం జరుగుతున్న రేసులో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయానికి అధిష్టానం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. స్థానిక సమీకరణాలు, సామాజిక వర్గాల బలం, భవిష్యత్ ఎన్నికల వ్యూహాలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమకు నమ్మకస్తులైన వారికే మేయర్ అభ్యర్థిత్వం దక్కాలని గట్టిగా పట్టుబడుతున్నారు. జిల్లాకు చెందిన మంత్రుల మధ్య సమన్వయం లోపించడం, పదవుల పంపకంలో వర్గపోరు పెరగడం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైంది. అందరినీ సమానంగా చూస్తూ, అసంతృప్తులు రేగకుండా నిర్ణయం తీసుకోవడం అధిష్టానానికి కత్తిమీద సాములా మారింది. త్వరలో జరిగే ప్రకటన కోసం జిల్లా రాజకీయ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ ఎంపిక ప్రక్రియలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత్రే కీలకం కానుంది. పదవుల పంపకంలో సీనియారిటీ, సామాజిక కోణాలను పరిగణనలోకి తీసుకుంటామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రతిభకు ప్రాధాన్యం ఇస్తూనే, పార్టీ కష్టకాలంలో నిలబడిన వారికి పదవులు ఇవ్వాలనే ఆలోచనలో అధిష్ఠానం ఉంది. భవిష్యత్ రాజకీయ అవసరాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం కూడా నియామకాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త నేతలకు అవకాశం ఇవ్వడం వల్ల పార్టీలో కొత్త ఉత్సాహం వస్తుందని, అదే సమయంలో అనుభవజ్ఞుల సేవలను ఎలా వినియోగించుకోవాలనే దానిపై పార్టీ కసరత్తు చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, నేతల పనితీరుపై నిఘా వర్గాల ద్వారా ఇప్పటికే నివేదికలు తెప్పించుకున్నారు.

నత్తనడకన 'సర్'

- ఇంటింటికీ వెళ్లకుండా బహిరంగ ప్రదేశాల్లోనే ఫారాల సేకరణ
- ఫారాల కోసం పనులు మానుకుని గంటల తరబడి నిరీక్షణ
- ఫారాలు నింపకుంటే పథకాలు రద్దవుతాయని వలసల వెనకడుగు
- ఫారాల నింపే విధానంపై ప్రజల్లో గందరగోళం
- క్షేత్రస్థాయిని పర్యవేక్షించడంలో అధికారుల అలసత్వం
- 15లోగా డిజిటైజేషన్ పూర్తి చేయాలని కఠిన హెచ్చరిక

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అత్యంత మందకొడిగా సాగుతోంది. పారదర్శకతతో పకడ్బందీగా నిర్వహించాల్సిన ఈ బాధ్యతను అధికారులు, బీఎల్ఓలు నిర్లక్ష్యం చేయడం తీవ్ర గందరగోళానికి దారితీస్తోంది. జిల్లా పరిధిలోని సుమారు 27.24 లక్షల మంది ఓటర్ల భవిష్యత్తు ముడిపడి ఉన్న ఈ కీలక ప్రక్రియపై కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుంగలో తొక్కి, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణ లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల గ్రామాల్లో పరిస్థితి అదుపు తప్పుతోంది. ఈ అత్యవసర ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రజలందరూ ఆశిస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ సెగ్మెంట్లలో 13.92 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, తుంగతుర్తి స్థానాల్లో 7.74 లక్షల మంది, యాదాద్రి జిల్లాలో భువనగిరి,

ఆలేరు నియోజకవర్గాల్లో 4.09 లక్షల మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు. మొత్తం 27.24 లక్షల మంది ఓటర్ల వివరాలను ఇంటింటికి వెళ్లి సరిచూడాల్సిన బాధ్యత బీఎల్ఓలపై ఉంది. అయితే వారు క్షేత్రస్థాయిలో ఆ బాధ్యతను ఏమాత్రం పట్టించుకోవడంలేదు. బాధ్యతను విస్మరించిన సిబ్బంది కారణంగా ఓటర్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను అమలు చేయడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని స్పష్టమవుతోంది. ఈ ప్రక్రియలో అత్యంత పారదర్శకత అవసరమని, లేకపోతే ఓటర్ల జాబితాలో భారీగా తప్పులు దొర్లే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల సంఘం నియమాల ప్రకారం బీఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలి. కానీ ఉమ్మడి జిల్లాలోని మెజారిటీ గ్రామాల్లో సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. బీఎల్ఓలు గ్రామ పంచాయతీ ఆఫీసుల వద్దనో, ప్రధాన కూడళ్ల వద్దనో కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారు. తమ వద్దకే ప్రజలు వచ్చి ఫారాలు తీసుకెళ్లి, పూర్తి చేసి ఇవ్వాలని హుకుం జారీ చేస్తున్నారు. పనులు మానుకుని కూలీలు, సామాన్య ప్రజలు గంటల తరబడి అక్కడే నిరీక్షించాల్సి వస్తోంది. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లకపోవడంతో ఈ ప్రక్రియ సామాన్య ప్రజల పాలిట భారంగా మారింది. ప్రజలు తమ దైనందిన పనులు వదిలిపెట్టి ఫారాల కోసం క్యూ కడుతున్నారు. అసలు బాధ్యతలను విస్మరించి గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులను సృష్టించడంపై తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయిలో సాధారణ పౌరులు పడుతున్న ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారాలు నింపకపోతే సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు రద్దవుతాయని గ్రామాల్లో జరుగుతున్న ప్రచారం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. ఈ పుకార్లతో హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కుటుంబాలు సొంతూళ్లకు పరుగులు తీస్తున్నాయి. ఎక్కడ తమ ఓట్లు పోయి పథకాలు ఆగిపోతాయోననే భయంతో ప్రజలు వలసలను వదిలి మరీ సొంతూళ్లకు చేరుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో ఫారాల పంపిణీలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు. ఫారాలు దొరకడం ఒక ఎత్తయితే, నిరక్షరాస్యత కారణంగా అవి నింపడం మరో ఎత్తుగా మారింది. 2002 ఓటరు జాబితాలో పేరు ఉండాలనే నిబంధనపై ప్రజల్లో తీవ్ర అయోమయం నెలకొంది. ఆ జాబితా ఎక్కడ దొరుకుతుందో తెలియక, తమ పేరు ఉందో లేదో సరిచూసుకునే మార్గం లేక ప్రజలు సతమతమవుతున్నారు. అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా పైస్థాయి అధికారులు మౌనంగానే ఉంటున్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు వెళ్లారా లేదా, ఫారాల పంపిణీ సక్రమంగా ఉందా అనే పర్యవేక్షణ ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఆఫీసులకే పరిమితమై, క్షేత్రస్థాయి వాస్తవాలను గమనించడంలేదని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడంలో జిల్లా అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు నేతలు మండిపడుతున్నారు. కలెక్టర్లు, ఎన్నికల అధికారులు ఇప్పటికైనా స్పందించి ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియను పకడ్బందీగా ఇంటింటికి జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. పారదర్శకతకు మారుపేరుగా ఉండాల్సిన ఈ ప్రక్రియలో అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం శోచనీయం. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొని, ప్రజల ఆందోళనలను తొలగించేలా చర్యలు చేపట్టాలి. సరైన మార్గదర్శకాలను జారీ చేసి, ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాల ప్రభుత్వం

- **ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వ భూముల కబ్జాలపై కాంగ్రెస్ నేతల కన్ను**
- **బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

విశాల భారతి ఇబ్రహీంపట్నం:

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ గ్రామంలో సర్వే నెం. 44లో కబ్జాకు గురైన రూ.200 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరిశీలించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునగనూర్ సర్వే నెం.44లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమి గత 70 సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగానే ఉంది. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరి దృష్టి ఈ భూమిపై పడుతుందని గుర్తించి, ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయించామని అన్నారు. 15 సంవత్సరాల పాటు ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాకుండా ఈ భూమిని కాపాడమని, భవిష్యత్తులో కాలనీవాసుల అవసరాల కోసం వినియోగించాలని భావించామని తెలిపారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్నారు.మొదట ఈ వ్యవహారంపై ఎంపీ, ఎమ్మెల్యే మధ్య విభేదాలు వచ్చినా, తర్వాత రాజీ కుదుర్చుకుని పక్కా ప్రణాళికతో కబ్జా చేశారు. ముందుగా కంబాలపల్లి సులోచన పేరుపై, అనంతరం గోపాల్ పేరుతో రాత్రికి రాత్రే అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్లు జరిపించారు.ఈ వ్యవహారం వెనుక ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సోదరుడు కీలక పాత్ర పోషించారు.15 సంవత్సరాలుగా ఎలాంటి వివాదం లేని ప్రభుత్వ భూములు ఇప్పుడు ఒక్కసారిగా ఎందుకు కబ్జాలకు గురవుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకో దోచింది దాచుకో అనే విధానంతో వ్యవహరిస్తోందనే అనుమానం,ఇలాంటి అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఇదే కాకుండా నియోజకవర్గంలో చాలా చోట్ల భూములు కబ్జాకు గురవుతున్నాయి, ముందు ముందు అన్ని బయటపెడతామని అధికారులకు నా స్పష్టమైన హెచ్చరిక 30-40 సంవత్సరాలు ప్రభుత్వ సేవలో ఉంటారు. ఐదేళ్లు మాత్రమే అధికారంలో ఉండే రాజకీయ నాయకుల కోసం ప్రభుత్వ భూములను కబ్జా చేయించి మీ ఉద్యోగాలను, మీ జీవితాలను ప్రమాదంలో పడద్దని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చివరి వరకు పోరాడుతుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కబ్జాలను సహించం ఊరుకోమని హెచ్చరించారు.

ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసి విధానం రద్దు చేయాలి

వ్యకాస అధ్యక్ష కార్యదర్శులు కాకి రమేష్ చేతాల జంగయ్య

విశాల భారతి ఇబ్రహీంపట్నం:

ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం సూపర్ డెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రతిరోజు రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా సిగ్నల్ రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి. జి.రామ్. జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ పేరుతో ఉన్న ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి. పని ప్రదేశంలో నీళ్లు, నీడ కల్పించాలి. పెండింగ్ లో ఉన్న మూడు వారాల డబ్బులు వెంటనే చెల్లించాలి. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు చేయించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 రూ. జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాల్లో సీనియర్ మేట్లను ఎఫ్.ఏ లుగా నియమించాలన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలీ రేటు 800 రూ. పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మేడిబాయ్ ఆనంద్, మండల సహాయ కార్యదర్శి దయ్యాల గణేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గరాములు, సీఐటీయూ జిల్లా నాయకులు తులసిగారి నర్సింహ, నాయకులు బండి సత్తన్న, యాదగిరి, చెరుకూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మునగనూరులో ప్రభుత్వ భూమి కబ్జా యత్నం..
బీఆర్ఎస్ నేతల పరిశీలన

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తొర్రూరు డివిజన్ మునగనూరు గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆరోపించారు. గ్రామంలోని సర్వే నంబర్ 44లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక ఎంపీ, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో గోపాల్ అనే వ్యక్తి సర్వే నంబర్లు మార్చి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భూమిని పరిశీలించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ వాస్తవానికి అది దోచుకొని దాచుకునే ప్రభుత్వంగా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ భూ బకాసురులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే భూ కబ్జాలకు అండగా నిలుస్తోందని విమర్శించారు. మునగనూరు గ్రామంలోని ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ సహించబోదని, ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి,స్థానిక సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ మోహన్, సీనియర్ నాయకులు ప్రభువర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, గౌతం రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, సీనియర్ నాయకులు పూజారి చక్రవర్తి, బిందు రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, శశివర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ పోలీసు క్రీడలకు ఘన శ్రీకారం

మల్కాజిగిరిలో ఐదవ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు ప్రారంభం – క్రీడలు ధ్యానం వంటివి.. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని రాష్ట్ర పోలీసు శాఖ అధిపతి సి.వి. ఆనంద్

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :

తెలంగాణ పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోటీతత్వం, జట్టు స్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఐదవ తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న మొదటి విభాగం పోటీలను రాష్ట్ర పోలీసు శాఖ అధిపతి సి.వి. ఆనంద్ క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట స్ఫూర్తితో రూపొందించిన అధికారిక చిహ్నం *సురక్ష *ను ఆవిష్కరించారు. క్రీడా స్ఫూర్తితో ఆడండి - గర్వంగా ప్రజలకు సేవ చేయండి అనే నినాదంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ అధిపతి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ..రాష్ట్ర పోలీసు శాఖలో క్రీడా సంస్కృతిని మరింత విస్తరించేందుకు ఈ ఏడాది నుంచి క్రీడలను విభాగాల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన ఎక్కువ మంది పోలీసు సిబ్బందికి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని చెప్పారు. క్రీడలు ధ్యానం వంటివని, అవి మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను కలిగిస్తాయని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విధి నిర్వహణలో సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. పోలీసు విధులు, క్రీడలు రెండింటికీ క్రమశిక్షణ, సహనం, అంకితభావం ఎంతో అవసరమని అన్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ.. ఈ క్రీడా పోటీలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా పోలీసు సిబ్బందిలో జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు మల్కాజిగిరి ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. పోలీసు శాఖ క్రీడల విభాగం ఉన్నతాధికారి డాక్టర్ గజరావు భూపాల్ వెల్లడించిన వివరాల ప్రకారం, మొదటి విభాగం పోటీల్లో రాష్ట్రంలోని 21 పోలీసు విభాగాలకు చెందిన 831 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. వారిలో 683 మంది పురుషులు, 148 మంది మహిళలు ఉన్నారు. మల్లయుద్ధం, ముష్టియుద్ధం, బరువులెత్తడం, శక్తి ప్రదర్శన బరువులెత్తడం, యోగాసనాలు, జూడో, వుషూ, తైక్వాండో, కరాటే, ఖడ్గ విద్య, వ్యాయామ విన్యాసాలు తదితర మొత్తం 14 అంతర్గత క్రీడాంశాల్లో రెండు రోజుల పాటు పోటీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ.. క్రీడలు ప్రతి పోలీసు అధికారిలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో శారీరక, మానసిక దృఢత్వం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సినీ నటుడు నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమించే పోలీసులే సమాజానికి నిజమైన హీరోలని కొనియాడారు. జూలై 8, 9 తేదీల్లో జరిగే ఈ క్రీడా పోటీల ద్వారా పోలీసు సిబ్బందిలో ఆరోగ్య చైతన్యం, జట్టు స్ఫూర్తి, పోటీతత్వం, వృత్తి నైపుణ్యం మరింత పెంపొందుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు శాఖ ఉన్నతాధికారులు, వివిధ కమిషనరేట్లు, జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పినపాకలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

పినపాక, విశాల భారతి :

మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బయ్యారం క్రాస్ రోడ్‌లో, ఈ. బయ్యారం బస్సు స్టాండ్ సెంటర్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, రైతులు, పేదలు, ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. రైతు సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, జిల్లా జనరల్ సెక్రటరీ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, స్వతంత్ర రెడ్డి, పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవీన్ రెడ్డి.. నీ నీచ చరిత్ర అందరికీ తెలుసు..!

- **నీకు జతగా లోకల్ కేఏ పాల్ కుట్రలు తెలుసు**
- **సిద్ధాపూర్ లో పేదలకు భూములు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే**
- **అవి లాక్కున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం**
- **2018లోనే పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు బిఆర్ఎస్ పునాది**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సవాల్**

షాద్ నగర్, విశాలభారతి:

నీ నీచ చరిత్ర ఎవరికీ తెలియనిది

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిన్న మీడియా ముందు తనపై చేసిన ఆరోపణలు విమర్శలను స్వీకరించి ఇక్కడికి వచ్చానని, వాస్తవాలు ఏమిటో తాను చెప్పేందుకు వచ్చానని, నీతి నిజాయితీ దమ్ముంటే తనపై చేసిన 50 కోట్ల ముడుపుల ఆరోపణలను సాక్షాదారాలతో సహా నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ఏ స్థాయి నుండి ఈ స్థాయికి వచ్చానో నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసని నీ చరిత్ర ఏమిటో కూడా ప్రజలకు తెలుసని అన్నారు. నీకు జతగా మరో లోకల్ కేఏ పాల్ జత్తై మీరు ఆడుతున్న డ్రామా అందరికీ తెలుసని అన్నారు. సదరు లోకల్ కెఏ పాల్ గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు పట్టగొలుసులు పంచుతానని చెప్పి మోసం చేశాడని గ్రామాల్లోకి వెళితే మహిళలు పట్టగొలుసులు అడుగుతున్నారని వీటిని తాము ప్రశ్నిస్తే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని అడ్డం పెట్టుకొని ఆటలాడుతున్నారని ఎమ్మెల్యే శంకర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఇద్దరు తోడై సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని నడిపిస్తూ ప్రభుత్వంపై ఆందోళనలు ఉధృతం చేసే విధంగా తప్పుడు పద్ధతులతో కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.

నేను అట్టడుగు వర్గాల నుండి రాజకీయంగా ఎదుగుతూ మండల పార్టీ ప్రెసిడెంటుగా గ్రామ సర్పంచుగా ఆ తర్వాత ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలతో ఈ స్థాయికి ఎదిగానని అట్టడుగు వర్గాల నుండి ఎన్నో కష్టాలకు గురై ఈ స్థాయికి చేరుకుంటే అది చూసి ఓర్చుకోలేక నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు జతై నాపై లేనిపోని విమర్శలు చేస్తూ అక్రమ ఆరోపణలు అంటగడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని వారి చరిత్ర ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసని, వారి నీచ చరిత్రను కడిగేందుకు ప్రజలే త్వరలో సిద్ధంగా ఉంటారని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నిన్న మీడియా ముందు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు వాస్తవాలను చర్చించేందుకు రావాలని నవీన్ రెడ్డికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉదయం 10గంటలకే చౌరస్తాకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. సొంత పార్టీలో నే నీచ రాజకీయాలకు బుద్ధి చెబుతున్నారని అదంతా తమకు తెలుసని వివరించారు.

మీకు దమ్ముంటే ఇది తెలుసుకోండి..

2018 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ వెలుపల పారిశ్రామిక ప్రాంతాన్ని ఏర్పాటు చేసి నగరంలో కాలుష్యం లేకుండా సిద్ధాపూర్ ప్రాంతంలో వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం మొదలుపెట్టిందన్నారు. 2018 సంవత్సరం 9 ఆగస్టులో అప్పటి టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ 233 ఎకరాల 10 గుంటల భూమిని భూసేకరణ కోసం ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు.

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి శంకర్ రావు హయాంలో సిద్ధాపూర్ ప్రాంతంలో ఇచ్చిన ప్రభుత్వ అసైన్ భూములను గత ప్రభుత్వం లాక్కుని ఈ ఉత్తర్వుల ద్వారా అక్కడ పారిశ్రామిక ప్రాంతాన్ని ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. పేద ప్రజల వద్ద భూములు లాక్కొని ఆ భూములను అలాగే ప్రభుత్వం తన వద్ద జనరల్ గా ఉంచుకుందని అన్నారు. గత ప్రభుత్వం ఆలోచన విధానాలతోనే పారిశ్రామిక ఏర్పాటులో భాగంగా డంపింగ్ యార్డ్ కాకుండా ఎకో పార్కు నిర్మాణానికి ప్రభుత్వం జీవో 641 ఇచ్చిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుకు సంబంధించిన సాక్షాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు.

మీ అవినీతి నిరూపిస్తాం రాజీనామా చేస్తావా..? ముక్కు నేలకు రాస్తావా..?

సిద్ధాపూర్ భూముల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం భూములను పేదల నుండి లాక్కొని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకుల చేతిలో పెట్టిందని తద్వారా భూముల పరిహారం పేరిట కొందరు బినామీలు రైతుల అవతారం ఎత్తి కోట్ల రూపాయలు కొల్లగొట్టి అందమైన భవంతులు కట్టుకున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. దానికి సంబంధించిన ప్రభుత్వ దర్యాప్తు కొనసాగుతుందని ఎవరైతే అక్రమాలకు పాల్పడ్డారో వారి ఆస్తులను అటాచ్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. దాదాపు 80 మంది నకిలీ రైతుల పేరిట 9 కోట్లకు పైగా అక్రమంగా ప్రభుత్వ డబ్బులు తీసుకున్నది బిఆర్ఎస్ నాయకులు కాదా ? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వాళ్లే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పక్కన నిలబడి నిన్న ఆందోళన చేయలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అక్రమార్కులను అవినీతి పరులను మీ వెంట పెట్టుకుని నన్ను ముడుపులు తీసుకున్నామంటూ మాట్లాడడం ఒక ప్రజాప్రతినిధిగా ని స్థాయికి సరిపోదని ఎమ్మెల్యే అన్నారు. 9 కోట్లకు పైగా డబ్బులు ఎలా కొల్లగొట్టి జేబుల్లో వేసుకున్నారో వాటికి సంబంధించిన సాక్షాదారాలు కూడా మీరు కోరితే ఇస్తామని అన్నారు. చౌకబారు మాటలు మానుకోవాలని సూచించారు.

అఖిలపక్షంగా రండి అండగా ఉంటా..

సిద్ధాపూర్ గ్రామ సమస్యపై పార్టీలకు అతీతంగా రాజకీయాలు లేకుండా ఎవరి స్వార్థం ఉండకుండా రైతుల కోసం ప్రజల కోసం నిలబడేవారు అఖిలపక్షంగా అన్ని పార్టీలతో కలిసి ఏర్పడితే తను కూడా వారితో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సిద్ధాపూర్ అంశంలో కొందరు స్వార్థ నాయకులు తమ అవకాశవాద రాజకీయాల కోసం వాడుకుంటున్నారని అలా కాకుండా ఈ సమస్యను పరిష్కరించడం తన బాధ్యతని తాను ఇక్కడి ప్రజలకు రుణపడి ఉన్నానని డంపింగ్ యార్డ్ లేదా ఏకో పార్క్ ఏదైనా సరే రాకుండా అడ్డుకునే సత్తా తన వద్ద ఉందని ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని, తాను ఎల్లప్పుడూ ప్రజాపక్షమే అని ఎమ్మెల్యే శంకర్ ఉద్ఘాటించారు. ఎవరెన్ని రాజకీయ కుట్రలు చేసిన, ఏం చేసినా తాను కూడా ప్రజాపక్షమే అని తన వెంట సమస్య పరిష్కారం కోసం నడిచే వారికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని అన్నారు. ప్రజలు రైతులు మేధావులు వాస్తవాలను గ్రహించాలని సమస్యను పక్కదారి పట్టించకుండా విజ్ఞతతో ఆలోచించాలని తాను డంపింగ్ యార్డ్ కు పూర్తిగా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ నాయకులు అంబటి ప్రభాకర్, శేఖర్ రెడ్డి, రఘునాయక్, కృష్ణా రెడ్డి, బాబర్ ఖాన్, ఆయా మండలాల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, కుమార్ గౌడ్, శేఖర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందెమోహన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇద్రిస్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు జాంగారి రవి, శీను నాయక్, ముబారక్ అలీ ఖాన్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు గోపాల్ రెడ్డి, బాబు నాయక్, ఉప సర్పంచ్ అశోక్ అదేవిధంగా అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు అనసూయ, పిట్టల రజిత తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి నాయకుడు కృషి చేయాలి

విశాల భారతి ఇబ్రహీంపట్నం:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకల సందర్భంగా మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగంపల్లి ఎల్లమ్మతండా గ్రామాల్లో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు పూలమా లవేసి నివాళులుఅర్పించారు అనంతరం మంచాల మండల కేంద్రంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమహిళా కాంగ్రెస్ కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ముదిరాజ్ మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థులు పై చదువులు చదువుకోడానికి ఫీజురియంబర్స్మెంట్ పేదప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ రైతుల కోసం ఉచిత విద్యుత్ బ్యాంకుల్లో బకాయి రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ ప్రతి పేద కుటుంబం పక్కా ఇల్లు నిర్మించుకోవాలన లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం అత్యవసర వైద్యం కోసం108, 104 లాంటి ఇంకెన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేద వాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు వైయస్సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈకార్య క్రమంలో మంచాల సహకార సంఘం డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ యాదవ్ విజమూరి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండెమోని మల్లేష్ ముదిరాజ్ మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ లింగంపల్లి గ్రామసర్పంచ్ అమ్మనబోలు సంజీవరెడ్డి పటేల్ చెరువుతండా సర్పంచ్ మెగా వత్ రాజ్య లక్ష్మిలక్ష్మణ్ నాయక్ తిప్పాయిగూడ గ్రామసర్పంచ్ జెనిగే హంసమ్మ కొమురయ్య యా దవ్ ఆరుట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరు కు నరసింహగౌడ్ కాంగ్రెస్ పార్టీ మంచాల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ మంచాల వార్డు సభ్యుడు గ్యార జంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ మార సురే ష్ భరత్ రెడ్డి బూర జంగయ్యగౌడ్ శేఖర్ యాదవ్ కాసరమోని రాజేష్ చేతాళ్ల సతీష్ మంచాల మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి పంతంగి ప్రశాంత్ మంచాల మండల సేవదల్ కార్యదర్శి చిందం శ్రీకాంత్ చిందం ఉదయ్ రావుల ఆనంద్ అమర్ నాథ్ మహమ్మద్ అష్రఫ్ గోరిగే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమం

- విజయవంతంగా ఫైర్ డ్రిల్ నిర్వహణ
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాల నివారణపై సమగ్ర అవగాహన
- అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించిన అధికారులు
- అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత తరలింపు విధానంపై శిక్షణ
- భద్రతతో పాటు జీవన నైపుణ్యాల పెంపుకే ప్రాధాన్యం: డా. జె. ప్రమోద్ రెడ్డి
- విద్యార్థుల భద్రతే పాఠశాల అత్యున్నత లక్ష్యం: ప్రిన్సిపాల్ సుధీర్

మహబూబాబాద్ విశాల భారతి:

విద్యార్థుల్లో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మహబూబాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమం, ఫైర్ డ్రిల్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిపాలనా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల సరైన వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా నియమాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఫైర్ డ్రిల్ నిర్వహించి, అలారం మోగిన వెంటనే విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో క్రమశిక్షణతో తరగతి గదుల నుంచి బయటకు వచ్చి నిర్ణయించిన సురక్షిత ప్రాంతాలకు చేరుకునే విధానాన్ని ప్రదర్శించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపించి, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా వేగంగా, సమర్థంగా స్పందించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో భద్రతా అవగాహనను మరింత పెంచింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. జె. ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా బోధనతో పాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, భద్రతా చైతన్యం, నాయకత్వ లక్షణాలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా చేసుకొని విద్య, క్రీడలు, ఆరోగ్యం, భద్రత, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన వినూత్న కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సుధీర్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రతే పాఠశాల అత్యున్నత ప్రాధాన్యత అని, ఇలాంటి ఫైర్ డ్రిల్స్ అత్యవసర పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, పరిపాలనా సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, సురక్షిత తరలింపు విధానాలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై విలువైన అవగాహన కల్పించబడింది.

విద్యుత్ తీగలు తగిలి గేదెలు మృతి

వాజేడు జులై 8 విశాల భారతి

ములుగు జిల్లా వాజేడు మండలం చింతూరు గ్రామపంచాయతీ పరిధిలో విషాదకర ఘటన పొలంలో విద్యుత్ తీగలు తెగి నేలపై పడి ఉండగా, చెరుకూరు గ్రామానికి చెందిన గేదలు మేతకు వెళ్తున్న సమయంలో వాటిని తాకడంతో ఏడు (7) గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని గేదెల యజమానులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన ఒక్కో గేదె విలువ సుమారు రూ.65,000 ఉంటుందని, తమకు భారీ ఆర్థిక నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేదె పాలు పీతుకొని జీవనం సాగించే యజమానులు గేదెలు మృతి చెందడంతో కన్నీరు మున్నీరై ఏడుస్తున్నారు బాధిత యజమానుల వివరాలు ఇలా ఉన్నాయి పీర్ల బంగారి, ఎట్టి కళ్యాణ్, అల్లి లక్ష్మయ్య, వాసం పాపారావు, యాలం కాంతమ్మ* ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

వర్షా కాలంలో ముంపు నివారణకు చర్యలు తీసుకుంటాం
మేయర్ మహంకాళి స్వామి

విశాల భారతి గోదావరిఖని : వర్షాకాలంలో ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా బుధవారం 40 వ డివిజన్ ఎల్ బి నగర్ లో స్థానిక కార్పొరేటర్ కజంపురం జయప్రద రాజేందర్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా నిర్వహిస్తున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో ఏళ్ల తరబడి కాలువల్లో నిలిచి ఉన్న పూడికను తొలగించి వరద నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. తద్వారా చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్ళు వచ్చే ప్రమాదం తప్పిందని అన్నారు. ఎల్ బి నగర్ లో కాలువపై ఆక్రమణల కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో వాటిని ఈ కార్యక్రమంలో తొలగించడం జరిగిందని అన్నారు. ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్డును ఆక్రమించి వేసిన పందిళ్ళు , గద్దెలు , గోడలు తొలగించడం జరిగిందని అన్నారు. రామగుండం ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఎం ఎల్ ఎ ప్రయత్నం చేస్తుంటే వీధులు అపరిశుభ్రంగా ఉంచుకోవడం సరి కాదన్నారు. నెలకు రూ 50/ చెల్లించి మున్సిపల్ వాహనానికే అందించి సహకరించాలని కోరారు. చెత్త బయట పడ వేసి అనారోగ్య పరిస్థితులు నెలకొనడానికి కారణమవుతున్న వారికి జరిమానాలతో పాటు ప్రభుత్వ సేవలు కూడా నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వర్షాకాలం నే పథ్యంలో ముందస్తు ప్రణాళికతో పూడిక తొలగింపు పనులు చేపట్టామని అన్నారు . నలభయవ డివిజన్ ఎల్ బి నగర్ లో కాలువల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని అన్నారు. అన్ని డివిజన్ లలోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. . ప్రతి వీధి లో అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు వెళ్ళేలా వీధులు వెడల్పు చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మార్కాపురి సూర్య , చిదురాల నాగరాజు , షేక్ బాబు మియా , గట్ల రమేష్ నగర పాలక సంస్థ ఎ ఇ మీర్ , టి పి ఎస్ నవీన్ , జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి మెప్మా సి ఓ శమంతకమణి స్థానికులు పాల్గొన్నారు.

కొత్త సినిమా సాంగ్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న
ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

విశాల భారతి హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో బుధవారం నిర్వహించిన కొత్త సినిమా సాంగ్ రిలీజ్ ఈవెంట్‌కు రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , గోదావరిఖని మట్టి బిడ్డలు ఎంతో కష్టపడి రూపొందిస్తున్న ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ ఇలాంటి యువ సినీ కళాకారులు మరిన్ని విజయాలు అందుకోవాలని అభిలషించారు. సినిమా రంగంలో రామగుండం, గోదావరిఖని ప్రాంతానికి చెందిన యువత తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్న ఆయన, ఈ సినిమా బృందం భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలను ప్రేక్షకులకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నటుడు సాగర్ చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జూలై 15 వరకు అవకాశం: ఎం పీ డీ ఓ సంకీర్త్

పినపాక, విశాల భారతి : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ సంకీర్త్ తెలిపారు. బుధవారం అయన ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడారు. ఈ శిక్షణల్లో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, బ్యూటీ థెరపిస్ట్, వేర్‌హౌస్ సూపర్‌వైజర్, గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్, మల్టీ స్కిల్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్), జనరల్ డ్యూటీ అసిస్టెంట్, సోలార్ పంప్ టెక్నీషియన్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్‌ఫోలియో మేకప్ ఆర్టిస్ట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజనం, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ కేంద్రాలు భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేటలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 15, 2026లోగా పినపాక ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 79931 02529 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు

విశాల భారతి పెద్దపల్లి

సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె గట్టయ్య మరియు కనుకుల గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమార్ మరియు పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. రూ.100 కోట్లతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుండి కదంబాపూర్, కనుకుల గ్రామాల మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామం వరకు నిర్మించే తారు రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలనే తలంపుతో మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. వీరి సేవలను గ్రామాల అభివృద్ధికి మరింతగా ఉపయోగించుకుని ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శనీయంగా ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ప్రజా ఆశీర్వాదం లభిస్తోందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని రాజిరెడ్డి తోపాటు పలు గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాడిచర్ల బొగ్గు బ్లాకు ఫేజ్-2ను సింగరేణికి కేటాయించిన
కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షం

బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి

విశాల భారతి గోదావరిఖని

తాడిచర్ల బొగ్గు బ్లాకు ఫేజ్ 2ను సింగరేణి సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు & గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.... సింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.తాడిచర్ల బొగ్గు బ్లాకు ఫేజ్ 2ను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు తెలంగాణలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ SC మోర్చా నాయకులు ఎస్ కుమార్ జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,NTPC మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ,కోడూరు రమేష్,తూముల వెంకటేశ్వరరావు,కొట్టే నరేష్,జక్కుల ప్రవీణ్ పద్మ ,పాకాల నరసింహారెడ్డి,తిరుమల,ఎల్తూరి రాజయ్య సరిత, గంగ రాజు,కటికనేని రఘు, జనగామ సాగర్,పంగ రవి,రామగిరి నరేష్,హనుమాన్ల వెంకటేష్,అంజి సిలివేరు,సిలారపు కళ్యాణ్ ,సంపూర్ణ, రజిత, మంగ, రవళి,కవిత,రాజమ్మ,ప్రవీణ్ ,రాజు,వర్షిత్, బుంగ మహేష్,అభిలాష్, రాబడి సాయి, గుంపుల వంశీ, భేతి సునీల్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలి సంఘటన స్థలాన్ని
పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

విశాల భారతి గోదావరిఖని

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు కాలనీలో నివాసముంటున్న ఎల్లపూల రమణమ్మ (65) తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.స్థానికుల సమాచారంతో మృతురాలి కుమారుడు ఇంటికి వచ్చి చూడగా, రమణమ్మ మంచంపై మృతి చెంది ఉండగా, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవికమ్మలు, సుమారు ఐదు తులాల బంగారు గాజులు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, మృతురాలి కుమారుడితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, లేదా ఘటనకు సంబంధించిన ఏదైనా కీలక సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖని ఏసీపీ ఎం .రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నుంచి కేసు దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.

మాసాలొద్ది జలపాతంలో కాలు జారి ఒకరు మృతి

వాజేడు జూలై 8 విశాల భారతి

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని దూలాపురం మాసలోది జలపాతంలో నీట మునిగిన వ్యక్తి మృతి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా పట్టణానికి చెందిన వైభవ్ కుమార్ 18 సంవత్సరాలు అనే యువకుడు తన ఫ్రెండ్స్ తో కలిసి విహార యాత్రకు బయలుదేరాడు ముందుగా వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడి భద్రకాళి టెంపుల్,రామప్ప గుడి సందర్శించుకుని ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చిక్కుపల్లి బోగత జలపాతాని సందర్శించారు తిరుగు ప్రయాణంలో దూల పురం మాసాలోద్ది జలపాతాన్ని సందర్శించారు. ఈ క్రమంలో కాలుజారి జలపాతం లోయలోకి వైభవ్ కుమార్ జారి పడిపోయాడు అది గమనించిన ఫ్రెండ్స్ వైభవ్ ఆసుకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు 30 నిమిషాల తర్వాత ఆచూకీ లభ్యం కావడంతో వాజేడు ప్రభుత్వ వైద్యశాలకు ద్విచక్ర వాహనంపై తీసుకువచ్చారు ఇది తెలుసుకున్న వెంకటాపురం సిఐ ముత్యం రమేష్, వాజేడు ఎస్సై జక్కుల సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని నీట మునిగిన వైభవ్ కుమారును ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర ప్రథమ చికిత్స నిర్వహించి సిపిఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం ఎటునాగారం ప్రభుత్వ వైద్యశాలకు 108 సహాయంతో తరలించారు. అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లునిర్ధారించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ, విశాలభారతి: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కోదాడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతిగా ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించి ఆదుకుందని కొనియాడారు. గత ప్రభుత్వాల వలె కాకుండా కాంగ్రెస్ హయాంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. నిధుల విడుదల ద్వారా రైతాంగంలో కొత్త ఉత్సాహం నెలకొందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, వరప్రసాద్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, శరబేశ్వరరావు, కిత వెంకన్న, కాసర్ల కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, పాశం శ్రీను, దేగ కొండయ్య, ఉప్పుగండ్ల శ్రీను, గంధం యాదగిరి, భాజాన్, శివ, యేసయ్య, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో జననేత్రి
సీతక్కకు జేజేలు!

ధనసరి అనసూయ అనే పేరు కంటే సీతక్క అనే పేరే తెలంగాణ ప్రజలకు ఎంతో ఆత్మీయంగా వినిపిస్తుంది. ప్రజా నాయకురాలు సీతక్క.... మంత్రి సీతక్క... ఆదివాసీ ఆడబిడ్డ సీతక్క అంటూ ప్రతి ఒక్కరూ ఆమెను ప్రేమగా, అభిమానంగా పిలుచుకుంటారు. ఆమె రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాదు... కష్టాల్లో అండగా నిలిచే అక్కగా, ఆదుకునే అమ్మగా, ఆపదలో ముందుండే ధైర్యవంతురాలిగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు సీతక్క. అందుకే ములుగు ప్రజలు ఆమెను ఎమ్మెల్యేగా కాకుండా తమ సొంత కుటుంబ సభ్యురాలిగానే భావిస్తారు. 1971 జూలై 9న ములుగు మండలం జగన్నపేటలో జన్మించిన సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. చిన్ననాటి నుంచే అణగారిన వర్గాల జీవితాలను చూసి చలించిపోయిన సీతక్క, అణచివేతపై ఆగ్రహించారు. పదో తరగతి చదువుతున్న సమయంలో సామాజిక చైతన్య భావాలు ఆమెను ఆకర్షించడంతో, 1988లో ప్రజల కోసం పోరాడాలనే సంకల్పంతో వామపక్ష ఉద్యమ జీవితంలోకి అడుగుపెట్టారు. దాదాపు పదిహేనేళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారు సీతక్క. అటుతర్వాత జరిగిన పరిణామాల్లో భాగంగా ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసంతో జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన సీతక్క ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.

విశాల భారతి:

తెలుగుదేశం పార్టీ తరపున రాజకీయాల్లో ప్రవేశించి 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి చరిత్ర సృష్టించింది ఆమె. అనంతరం రాష్ట్ర విభజన పరిణామాల్లో భాగంగా, కాంగ్రెస్ పార్టీలో చేరి 2018లో ములుగు నుంచి ఘన విజయం సాధించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరోసారి విజయం సాధించి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక ఆదివాసీ మహిళ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వర్తించడం కేవలం సీతక్క మాత్రమే. ఇది ఆమె పోరాటం, ఆమె కలసి సంయుక్తంగా సృష్టించిన చరిత్ర. సీతక్క రాజకీయాలకు సేవను జోడించిన నాయకురాలిగా గుర్తింపు పొందారు. తన చుట్టూ ఉన్న ప్రజలకు ఎక్కడ కష్టం వచ్చినా అక్కడికి చేరుకొని వారికి అండగా నిలుస్తారు. వరదలు వచ్చినా, మహమ్మారులు విజృంభించినా, గిరిజన ప్రాంతాల్లో సమస్యలు ఎదురైనా ఆమె క్షణం ఆలస్యం చేయకుండా బాధితుల వద్దకు చేరుకుని అండగా నిలుస్తారు. కరోనా లాక్‌డౌన్ సమయంలోనూ కొండలు, వాగులు దాటి గిరిజన, ఆదివాసీ గ్రామాలకు స్వయంగా వెళ్లి నిత్యావసర వస్తువులు, మందులు అందించి వేలాది కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో ఒక విస్ఫోటనంలా వెళ్ళి సీతక్క సేవ, కష్టం ఏంటో యావత్ ప్రపంచానికి తెలిపాయి. ఇక మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అనంతరం పేరుకుపోయిన వ్యర్థాలను చూసి మనోవేదన గురైన సీతక్క, ఎమ్మెల్యే హోదాను పక్కనబెట్టి స్వయంగా పారిశుధ్య కార్మికురాలిగా మారి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనడం మనమంతా చూశాము. అటవీ ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజలతో కలిసి పనిచేయాలనే సందేశాన్ని తన చేతలతో చాటి చెప్పారు మంత్రి సీతక్క. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని జీవిత లక్ష్యంగా తీసుకున్న సీతక్క వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చూడుతూ ముందుకు కదులుతున్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏజెన్సీ ప్రాంతంలో కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య సేవలను ప్రజలకు చేరువ చేశారు. అదే స్ఫూర్తితో ములుగు జిల్లా బంగారుపల్లి ఆవాస గ్రామంలో రాష్ట్రంలోనే తొలి కంటెయినర్ ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి గిరిజన చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో సాధారణ భవనాలకు అనుమతులు లేని పరిస్థితుల్లో కూడా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి విద్యా హక్కును కాపాడుతున్నారామె. అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అటవీ చట్టాల్లో అవసరమైన మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరుతూనే, చేయాల్సిన అభివృద్ధి పనులు ఏమాత్రం ఆపడం లేదు. ప్రగతి కార్యక్రమాలకు అటవీ నిబంధనలు అడ్డంకిగా మారకూడదని నిరంతరం కొట్లాడుతున్నారు. గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వాల అసలు బాధ్యతగా ఉండాలని స్పష్టంగా నొక్కి చెబుతున్నారు. కొంతమంది అధికారం పోయినా అహంకారం వీడరు. అటువంటి వారిని మనం ప్రస్తుత రాజకీయాల్లో చూస్తూనే ఉన్నాం. కానీ, అధికారం వచ్చినా అహంకారానికి దూరంగా ఉండటం సీతక్కలో ఉన్న గొప్పతనం. ఎప్పటికీ సాధారణ జీవనశైలినే కొనసాగించడ సంభ్రమాశ్చర్యం. గిరిజనుల ఇళ్లలో భోజనం చేస్తూ, వారి కష్టాలను తమ కష్టాలుగా భావిస్తారు. అందుకే ములుగు ప్రజలు ఆమెను నాయకురాలిగా కాకుండా తమ ఇంటి అక్కగా ప్రేమిస్తారు. సేవను రాజకీయాల కంటే గొప్పదిగా భావించే అరుదైన ప్రజానాయకురాలిగా సీతక్క రాబోయే తరం నాయకులందరికీ ఒక ఆదర్శ నాయకురాలిగా తప్పక నిలుస్తారు. ప్రజల బాధను తన బాధగా భావిస్తూ, అభివృద్ధిని తన బాధ్యతగా స్వీకరిస్తూ, నిరంతరం ప్రజల మధ్యే జీవించే సీతక్కకు ....వ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఒక నిఖార్సైన తెలంగాణవాసి నేను ప్రగాఢంగా అభిలాషిస్తున్నాను.

జన
జీవన స్రవంతిలో కలిసిన సీతక్క... 2001లో హైదరాబాద్‌లో న్యాయశాస్త్రం అభ్యసించి కొత్త జీవితాన్ని ప్రారంభించింది. ఆమె పోరాట పటిమను గుర్తించిన అప్పటి తెలుగుదేశం అధినేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆమెకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు.

సత్తు మల్లేష్, కరీంనగర్
గ్రంథాలయ కమిటీ చైర్మన్,
91 91607 07444

రైతు రిజిస్ట్రేషన్ ఐడి పొందడం ప్రతి రైతుకు తప్పనిసరి

వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రనాథ్

విశాలభారతి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా యాచారం మండలం రైతు సోదరులంతా తప్పక రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, యాచారం మండల వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ఐడి (రిజిస్ట్రేషన్ ఐడి)నంబరు పొందాలని అన్నారు .రైతు రిజిస్ట్రేషన్ ఎందుకు అనగా ఎరువులు, రైతు భరోసా, రైతు బీమా, పిఎం కిసాన్ , వ్యవసాయ పనిముట్లు యంత్రాలు, డ్రిప్, స్ప్రేకర్ పథకాలు , భవిష్యత్తు లో వచ్చే మరిన్ని కొత్త వ్యవసాయ, ఉద్యానవనం, వెటర్నరీ, సోలార్, ఇతర అన్ని శాఖల పథకాల సబ్సిడీలు రావడానికి,ప్రభుత్వ పథకాలలో పారదర్శకత కోసం ప్రత్తి, వరి, మొక్క జొన్న, కంది ఇంకా అన్ని పంటల కొనుగోలుకు పంట రుణాలకు ఇది కీలకమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా పొందవచ్చని అన్నారు.

నాలుగు అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్ యాదగిరి రెడ్డి



కీసర,విశాలభారతి : కీసర మండలం నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 87/2లో ఉన్న 6 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ సీలింగ్ భూమిలో అక్రమంగా ఇండిపెండెంట్ హౌస్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు కీసర తహసీల్దార్,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ శాఖ బుధవారం తెల్లవారుజామున ప్రత్యేక చర్యలు చేపట్టింది. తహసీల్దార్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు నిర్మాణంలో ఉన్న నాలుగు ఇండిపెండెంట్ హౌస్‌లను కూల్చివేశారు. స్థానికుల ఫిర్యాదును వెంటనే స్వీకరించిన రెవెన్యూ శాఖ, తహసీల్దార్ యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వ సీలింగ్ భూమిలో నిర్మాణంలో ఉన్న నాలుగు ఇండిపెండెంట్ హౌస్‌లను జేసీబీ సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనధికార నిర్మాణాలకు అవకాశం ఉండదని, ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన సమాచారం ఉంటే ప్రజలు వెంటనే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని కోరారు.

కలుషిత మంచినీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆకస్మిక పరిశీలన

ప్రజల ఆరోగ్యంతో రాజీ పడొద్దు.. పైప్‌లైన్ మరమ్మతులు వెంటనే పూర్తి చేసి స్వచ్ఛమైన నీరు అందించాలి : అధికారులకు ఆదేశం

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : హయత్‌నగర్ పాత గ్రామంలోని కాస్‌బాగ్ ప్రాంతంలో కలుషితమైన మంచినీటి సరఫరాతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి బాధిత ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న ఆయన, కలుషిత నీటి సరఫరా వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జలమండలి అధికారులతో చర్చించి సమస్యకు గల కారణాలను గుర్తించి, దెబ్బతిన్న పైప్‌లైన్ మరమ్మత్తు పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన నవజీవన్ రెడ్డి, మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా సురక్షితమైన తాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో కలిసి పరిశీలన చేపట్టిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నవజీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఇన్‌స్పెక్టర్ రమేష్, బస్తీ వాసులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఆర్ ఫౌండేషన్ రంగాపూర్ గ్రామ పంచాయతీకి కుర్చీలపంపిణి

విశాల భారతి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, రంగాపూర్ గ్రామంలో బుధవారం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి సహకారంతో, ఉప సర్పంచ్ పందుగుల యాదగిరి ప్రోత్సాహంతో గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో రంగాపూర్ మహిళా సమైక్య కేంద్రం కు, అంగన్వాడి సెంటర్ , హెల్త్ సబ్ సెంటర్ కేంద్రం , పోస్ట్ ఆఫీస్ సెంటర్, గ్రామపంచాయతీకి ఉచితంగా కుర్చీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సామాజిక సేవలు, విద్యార్థులకు క్రీడలు, డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులలు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి, వార్డ్ మెంబర్స్ అశోక్, లక్ష్మి, శివ , దివ్య , పంచాయతి సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, అంగన్వాడి టీచర్, ఆయా ,ఆశా వర్కర్ మరియు పోస్ట్ మ్యాన్ సరిత ,గ్రామ సంఘం వి బి కే విజయలత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో గోదాంపై దాడి – ఎక్స్‌పైరీ ఆహారంతో బట్టబయలు!

ఫేమస్ డిస్ట్రిబ్యూటర్స్ గోదాంలో కాలం చెల్లిన సరుకు గుట్టు రట్టు

రాజేంద్రనగర్,విశాల భారతి: అత్తాపూర్ ప్రాంతంలోని ఫేమస్ డిస్ట్రిబ్యూటర్స్ గోదాంపై హెచ్‌ఫాస్ట్ (హెచ్ ఫాస్ట్) బృందం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) పలు రకాల తినుబండారాలు, వంటనూనె ప్యాకెట్లు సహా వివిధ ఆహార ఉత్పత్తులు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులను విక్రయానికి ఉంచారా? లేదా మార్కెట్‌కు సరఫరా చేస్తున్నారా? అనే దానిపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని, వాటి నమూనాలను ప్రయోగశాల పరీక్షల కోసం పంపినట్లు సమాచారం.పరీక్షల పూర్తి నివేదిక అందిన అనంతరం సంబంధిత నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం తమ ప్రధాన బాధ్యత అని, ఆహార ఉత్పత్తుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని అధికారులు హెచ్చరించారు. వినియోగదారులు కూడా వస్తువులు కొనుగోలు చేసే ముందు గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పద ఆహార ఉత్పత్తులపై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

న్యాయం చేయండి

ప్రజావాణిలో మంత్రి వివేక్ ను కలిసి కోరిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సారధ్య సంఘం ప్రతినిధులు

ముషీరాబాద్,విశాల భారతి: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సారధ్య సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతి పత్రం అందజేసి మీ ద్వారానైనా మాకు న్యాయం జరిగేటట్టు చూడండి సార్ అని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్సు భవన్ వద్ద సంఘం ప్రతినిధులు లక్ష్మయ్య, కొమరయ్య, రంగారావు, కనకయ్య, చిన్నయ్య,హమీద్, నజీరుద్దీన్, సత్యపాల్ మాట్లాడారు. ఆర్టీసీలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన తమకు రావలసిన బెనిఫిట్స్ అందలేదన్నారు. ఈ విషయంపై పలు దఫాలుగా మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోవడంతో నిరసనలు చేపట్టామని తెలిపారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులు అనేక జబ్బులతో వృద్ధాప్యంలో ఉన్నామని రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కి విన్నవించుకున్నామన్నారు. అనేక సమస్యలను ఓపిగ్గా విన్న మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మల్లాపూర్, విశాల భారతి: మల్లాపూర్ డివిజన్ పరిధిలో ని జనప్రియ టౌన్షిప్ లో కోటి అరవై లక్షల రూపాయల బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని ఏండ్లుగా డ్రైనేజి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనప్రియ టౌన్షిప్ వాసులకు మరియు పరిసర కాలనీ వాసులకు ఈ బాక్స్ డ్రైన్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనప్రియ టౌన్షిప్ కాలనీ వాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- **ఎల్-1 అర్హులకే గృహాల మంజూరు. 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించాలి**
- **ఎల్-2లో భూమి ఉంటే ఎల్-1లోకి అవకాశం.ప్రతి సోమవారం బిల్లుల విడుదల**

విశాల భారతి ఎన్‌టీపీసీ

బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్1, ఎల్2, ఎల్3 కేటగిరీలుగా విభజించిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు.నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లులు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా విడుదల అవుతున్నాయని, లబ్ధిదారులు నిర్మాణ పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే దానికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో మంజూరైన సుమారు 500 ఇళ్లలో కేవలం ఏడు మినహా మిగిలిన వారంతా నిర్మాణాలు ప్రారంభించారని, రామగుండం ప్రాంతంలో మాత్రం నిర్మాణ పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు.ఇటీవల ప్రజాప్రతినిధుల ద్వారా అందిన 1,312 మంది లబ్ధిదారుల జాబితాలో విచారణ అనంతరం 607 మంది ఎల్1 కేటగిరీలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం వారి దరఖాస్తులు గెజిటెడ్ అధికారుల లాగిన్‌లో పరిశీలనలో ఉన్నాయని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. మరో 700 మంది ఎల్2 కేటగిరీలో ఉన్నారని, వీరికి ప్రస్తుతం ఇంటి స్థలం లేదన్నారు. అయితే ఇంటి స్థలం ఉన్నట్లు సంబంధిత పత్రాలు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హత నిర్ధారించిన అనంతరం ఎల్1 కేటగిరీకి మార్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఎల్3 కేటగిరీలో గతంలో ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉంటారని తెలిపారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తికాని కుటుంబాలకు ప్రభుత్వం మరోసారి సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. బేస్‌మెంట్ స్థాయి వరకు మాత్రమే నిర్మాణం చేపట్టిన వారికి అక్కడి నుంచి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు మున్సిపాలిటీలోని ప్రజాపాలన కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆ దరఖాస్తులను హైదరాబాద్‌లో 360 డిగ్రీల పరిశీలన అనంతరం అర్హత నిర్ధారించి జిల్లాకు పంపిస్తారని, తర్వాత సాధారణ విధానంలో మంజూరు ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ 600 చదరపు అడుగులకు మించరాదని, స్లాబ్ ఏరియా 750 ఫీట్ లకు మించి కట్టకూడదని ,అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణం చేపడితే కంప్యూటర్ ద్వారా బిల్లులు ఆమోదం పొందవని స్పష్టం చేశారు. మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే ఉండడంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజాపాలనలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యత నిస్తూ గుడిసెలు లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ట్రాన్స్‌జెండర్లు సహా వివిధ వర్గాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రభుత్వం భూ పట్టాలు ఇవ్వగా, వారిలో 27 మంది ఎల్1 కింద, 190 మంది గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరో 270 మంది ఇంకా దరఖాస్తు చేయలేదన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి

ఘనంగా వైఎస్సార్ గారి 77వ జయంతి వేడుకలు

విశాల భారతి : కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ పాయం వెంకటేశ్వర్లు మరియు డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు, జననేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహానేత వైఎస్సార్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహానేత డాక్టర్ వైఎస్సార్ అని కొనియాడారు. ప్రతి పేదవాడి గుండె చప్పుడు తెలిసిన నాయకుడు, తెలుగు ప్రజల గర్వకారణం వైఎస్సార్ అని అన్నారు. ఇందిరమ్మ తర్వాత ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన గొప్ప ప్రజానాయకుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు చేపట్టి, సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని వాటినే సంక్షేమ పథకాలుగా మలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో కోట్లాది మంది ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. మహానేత భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. అనంతరం, టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ , వరుసగా మూడోసారి కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ని, అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమితులైన ఎర్ర సురేష్ మరియు నాగబండి వెంకటేశ్వర్లు ని ఘనంగా శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తొలిసారిగా కరకగూడెం మండలానికి విచ్చేసిన డాక్టర్. చందా సంతోష్ కుమార్ ని ఘనంగా శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమితులైన నాగ బండి వెంకటేశ్వర్లు మరియు ఎర్ర సురేష్‌గార్లని అభినందించి శాలువాలతో సత్కరించారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కన్నాయిగూడెం గ్రామ సర్పంచ్ కల్తీ విజయ్ ని కూడా ఘనంగా శాలువాతో సత్కరించి పార్టీలోకి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్ , డీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగబండి వెంకటేశ్వర్లు , కన్నాయిగూడెం సర్పంచ్ కల్తీ విజయ్ , గొల్లగూడెం సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ , ఉప సర్పంచ్‌లు పూజారి వెంకన్న , గాంధర్ల రామనాథం , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కునుసోత్ సాగర్ , మండల నాయకులు జలగం కృష్ణ , , షేక్ రఫీ , రాందాస్ , పడిగా సమ్మయ్య , తోలెం కృష్ణ , కోర్స బుచ్చయ్య , ఏళ్లబోయిన బుచ్చయ్య , దుర్గం కన్నయ్య , రవీందర్ , గోగు కిరణ్ , ధనుంజయ్ , రాంబాబు , మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్ కుమార్ యాదవ్

ముషీరాబాద్, విశాల భారతి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు అందించ సేవలు మరువలేనివని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అరవింద్ కుమార్ యాదవ్ కొనియాడారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాంనగర్ గుండు చౌరస్తాలో డివిజన్ అధ్యక్షులు డికొండ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరవింద్ కుమార్ యాదవ్ హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో సోనియాగాంధీ నేతృతంలో కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని రెండు రాష్ట్రాల ప్రజలకు చేరువ చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రెండున్నర సంవత్సరాలలో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాకుండా. ఆ మహిళలతోనే బస్సులను కొనుగోలు చేపించి వారిని ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోహార్ వైఎస్సార్!

- కైతలాపూర్ డివిజన్‌లో ఘనంగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి
- పరిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

కుకట్‌పల్లి విశాల భారతి: కుకట్‌పల్లి నియోజకవర్గం ఆంజనేయ నగర్ సర్కిల్‌లో కైతలాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్ ఆధ్వర్యంలో దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌హాజరై కేక్ కట్ చేశారు. వైఎస్సార్ ప్రజా సంక్షేమ పథకాలు, ఆశయాలను కొనియాడారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని నిరుపేదలకు, మున్సిపల్ పరిశుద్ధ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే పరిశుద్ధ కార్మికులను గౌరవించుకోవడం సంతోషకరమని కలికోట శంకర్ పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిలుకూరులో మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు

ఎస్ఐఆర్ ఫారం నమోదు, వ్యాక్సినేషన్ పరిశీలన

మొయినాబాద్ జూలై 8 (విశాల భారతి) : మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (SIR) ఫారం నమోదు మేళా, చిన్నపిల్లలు మరియు గర్భిణుల వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల నింపే విధానం, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం చిన్నపిల్లలు, గర్భిణి మహిళలకు నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సినేషన్ పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

మునుగోడు విశాలభారతి: పి ఆర్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హల్ లో బుధవారం కట్టెకుంట్ల జయమ్మ యాదయ్య కుమారుడు నవీన్ నందిని గార్ల వివాహ మహోత్సవానికి సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడగోటి రమణమ్మ రాంబాబు బొల్లం ముత్తయ్య సాగర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన అభిమానులు, వైద్య సిబ్బంది

ఆదిలాబాద్,విశాల భారతి : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమాని అల్లం మనోహర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలోని గార్డెన్‌లో పూల మొక్కలను నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమానికి అంకితమైన నాయకుడని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర అంబులెన్స్ సేవలు వంటి పథకాలు పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాయని పేర్కొన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్, పావలా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల ద్వారా రైతులు, విద్యార్థులు, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి, వైఎస్సార్ అభిమాని అల్లం మనోహర్, ఆసుపత్రి సిబ్బంది జ్యోతి, కవిత, సౌజన్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ రైతులకు శుభవార్త

- త్వరలో ఈ బయ్యారంలో పామాయిల్ స్టాక్ యార్డు ప్రారంభం
- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు



పినపాక, విశాల భారతి : పామాయిల్ రైతులకు శుభవార్త అందిందని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో ప్రభుత్వంతో చర్చించి పామాయిల్ స్టాక్ యార్డు ఏర్పాటు కోసం ఒక ఎకరం భూమిని కేటాయింపునకు చర్యలు తీసుకున్నారని చెప్పారు.త్వరలోనే పామాయిల్ స్టాక్ యార్డును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో పామాయిల్ రైతులు తమ పంటను విక్రయించేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించినట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిడ్ డే మీల్స్ గైడ్లైన్స్‌ను అమలు చేయాలి

తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ స్కూల్స్ మిడ్ డే మీల్స్ కుకింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమన్లు

ముషీరాబాద్, విశాల భారతి: జీవో నెంబర్ 94 ప్రకారం మిడ్ డే మీల్స్ గైడ్లైన్స్, సెంట్రల్ గైడ్లైన్స్ ను రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయి వరకు అమలు చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ స్కూల్స్ మిడ్ డే మీల్స్ కుకింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమన్లు డిమాండ్ చేశారు. అలానే అక్షయ పాత్రకు సెంట్రలైజ్డ్ కిచెన్ సిస్టం ను అప్పజెప్పడం వలన మిడ్ డే మీల్స్ కార్మికులు ఏజెన్సీలకు తీవ్ర నష్టం జరుగుతున్నందున వెంటనే జీవో నెంబర్ 6, జీవో నెంబర్ 19 ని వెంటనే రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వంట కార్మికులకు 17 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 94 ప్రకారం తాసిల్దార్ ద్వారా వంట కార్మికులకు ఐడి కార్డు ఇవ్వాలని, ఇతర కార్మికులకు ఉన్నట్టుగా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా మిడ్ డే మీల్స్ కార్మికులు ఏజెన్సీ లతో కలిసి ఈనెల 12న (ఆదివారం) ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేయనున్నట్లు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వడ్ల హనుమాన్లు పేర్కొన్నారు.

చైతన్య యూనివర్సిటీలో సెమిస్టర్ ఫలితాల విడుదల

మొయినాబాద్, (విశాలభారతి):

హిమాయత్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, అగ్రికల్చర్, అల్లైడ్ హెల్త్ సైన్సెస్, నర్సింగ్, ఫార్మ్.డి, పీజీ కోర్సుల నాలుగో, ఆరో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తం రెడ్డి విడుదల చేశారు. ఆరో సెమిస్టర్‌లో డిగ్రీ కోర్సుల్లో 86.49 శాతం, బీటెక్‌లో 81.61 శాతం, అల్లైడ్ హెల్త్ సైన్సెస్‌లో 81.93 శాతం, బీఫార్మసీలో 67.64 శాతం, బీఎస్సీ (అగ్రికల్చర్)లో 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నాలుగో సెమిస్టర్‌లో బీటెక్‌లో 83.94 శాతం, అల్లైడ్ హెల్త్ సైన్సెస్‌లో 62.50 శాతం, బీఫార్మసీలో 70.63 శాతం, బీఎస్సీ (అగ్రికల్చర్)లో 66.17 శాతం, బీఎస్సీ నర్సింగ్‌లో 63.79 శాతం, పీజీ కోర్సుల్లో 85.64 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫార్మ్.డి (పీబీ) ఫస్ట్ ఇయర్‌లో 100 శాతం, సెకండ్ ఇయర్‌లో 52.94 శాతం, థర్డ్ ఇయర్‌లో 50 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బీటెక్ ఎనిమిదో సెమిస్టర్‌లో పరీక్షలకు హాజరైన 27 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ & చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.హెచ్. సాత్విక రెడ్డి విద్యార్థులను అభినందించారు. వారి విజయానికి కృషి చేసిన అధ్యాపకులను ప్రశంసించారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, వివిధ డీన్లు, పరీక్షల నియంత్రణాధికారి బి. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కంట్రోలర్లు, విభాగాధిపతులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా గోలి సదాశివ

- టీపీసీసీ ఎస్సీ విభాగం ఆదేశాల మేరకు నియామకం
- పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తానన్న నూతన అధ్యక్షుడు

పాల్వంచ :విశాలభారతి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం జిల్లా, మండల కమిటీలను నియమించింది. ఈ మేరకు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా గోలి సదాశివను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గోలి సదాశివ మాట్లాడుతూ తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి సంబంధిత నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో పార్టీకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వం, టీపీసీసీ నాయకులు, రాష్ట్ర మంత్రులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలకు గోలి సదాశివ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవతో పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ నేత

రాజేంద్రనగర్,విశాలభారతి : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బృందావన్ కాలనీలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడిన ఆయన, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారం (ఏనుమేరేషన్ ఫారం)ను సరైన విధంగా నింపడం, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, 2002 నాటి ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాల సేకరణ ఎలా జరపాలో కార్యకర్తలు మరియు సిబ్బందికి సమగ్రంగా వివరించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన ఆయన, ఎన్నికల ప్రక్రియలో ఎస్ఐఆర్ కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వివరాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జి. పాండు యాదవ్, రావుల భాస్కర్, శివరాజ్, బబ్లూ, శ్రీనివాస్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఫిష్ మార్కెట్ శంకుస్థాపనకు హాజరుకానున్న మంత్రులు

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్

విశాలభారతి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో జూలై 10వ తేదీన ప్రతిష్ఠాత్మక ఎక్స్‌పోర్ట్ ఆధారిత ఫిష్ మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ ఇన్‌చార్జ్ దూస వెంకటేష్ ముదిరాజ్ కూడా ఈ శంకుస్థాపనలో పాల్గొంటారని యాచారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో యాచారం మండలంలోని ఫిషర్మెన్ సొసైటీ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు అందరూ భారీ సంఖ్యలో విచ్చేసి ఈ శంకుస్థాపన సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరి ఓటు ఓటర్ కార్డులో పొందుపరిచాలి

సికింద్రాబాద్ విశాల భారతి: బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును ఓటర్ల జాబితాలో పొందుపరచేలా బీ. ఎల్. ఓ. లు కృషి చేయాలని బీ. ఆర్. ఎస్. సీనియర్ నాయకులు సుంకు రామ్ చందర్ పిలుపునిచ్చారు. బౌద్ధనగర్ లోని పోలింగ్ బూత్ నెంబరు 167 పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కి నిర్వహిస్తున్న ఎస్. ఐ. ఆర్. ప్రక్రియలో ఓటర్ల సహాయతా కేంద్రాన్ని సుంకు రామ్ చందర్ బుధవారం సందర్శించారు. బీ. ఎల్. ఏ. మస్తాన్ బాబా, నాయకులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకు రాంచందర్ మాట్లాడుతూ..... ఏనుమరేషన్ ధరఖాస్తులతో పాటు ఓటర్లకు సమాచారం, సహాయతను అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీరామ దేవాలయ మూడవ వార్షికోత్సవం

- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,విశాలభారతి : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వెలసిన శ్రీరామ దేవాలయం మూడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈరోజు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకలకు ప్రాంతీయ భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మన సనాతన ధర్మానికి, ఆధ్యాత్మిక ప్రశాంతతకు కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారీ మల్లేశ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్ రెడ్డి, ఏర్పుల కుమార్, నాయకులు పుల్లారావు, శ్రీ హరి, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో భీమ్ భరత్

మొయినాబాద్ జూలై 8(విశాలభారతి): మండలంలోని తోల్కట్ట గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన మంగలి లలిత-జంగయ్య దంపతుల నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ గృహ యజమానులను అభినందిస్తూ, పేదలకు మెరుగైన గృహ వసతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భీమ్ భరత్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ లేబర్ సెల్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, తోల్కట్ట మాజీ సర్పంచ్ సత్యనారాయణ, శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చాకలి శ్రీశైలం, చిలుకూరి రాజు, ఉపసర్పంచ్ ఇనాయత్, వార్డు సభ్యులు ఈ. కుమార్, కె. నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ నరసింహ, హమీద్ ఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మనకై.. మనమై జీవిద్దాం

సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'టాక్సిక్' మీదనే. యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు. కియారా అడ్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యుమా ఖురేషీ, తారా సుతారియా కథానాయికలు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచాయి. తాజాగా ఈ చిత్రంలోని 'తబాహీ..' అనే గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. "లోకం సంకెళ్లు తెంచేద్దాం.. కాలం పరదాలు కాల్చేద్దాం. మనకై మనమై జీవిద్దాం.." అంటూ సాగుతోందీ గీతం. రామజోగయ్య శాస్త్రి దీనికి సాహిత్యమందించారు. వెంకట్ కె.నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 26న థియేటర్లలోకి రానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.